ప్రజాశక్తి

బుధవారం 3 ఏప్రిల్ 2024   8 పేజీలు

గుంటూరు

పల్నాడు

కాంగ్రెస్ అభ్యర్థులు వీరే...

గుంటూరు లోక్‌సభతో సహా ఆరు అసెంబ్లీ అభ్యర్థుల ఎంపిక పెండింగ్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఉమ్మడి గుంటూరు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసే అభ్యర్థుల జాబితాలను ఎఐసిసి మంగళవారం ప్రకటించింది. నర్సరావుపేట లోక్‌సభ నుంచి గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్, బాపట్ల లోక్‌సభకు కేంద్ర మాజీ మంత్రి జె.డి.శీలం పోటీ చేసే అవకాశం కల్పించారు. గుంటూరు లోక్‌సభకు ఇంకా ఖరారు చేయలేదు. అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా తొలి జాబితాల్లో చోటు దక్కించుకున్న వారిలో పమిడి నాగేశ్వరరావు (పెదకూరపాడు), చిలక విజయ్‌కుమార్ (తాడికొండ), జక్కా రవీంద్రనాథ్ (పొన్నూరు), బురగా సుబ్బారావు (వేమూరు), కొరివి వినయ్‌కుమార్ (ప్రత్తిపాడు), షేక్ మస్తాన్‌వలి (గుంటూరు తూర్పు), మద్దుల రాధాకృష్ణ (చిలకలూరిపేట), షేక్ మహబూబ్ బాషా (నర్సరావుపేట), చెన్నా శ్రీనివాసరావు (వినుకొండ), తియ్యగూర యలమందరెడ్డి(గురజాల), వై.రామచంద్రారెడ్డి (మాచర్ల)కు కాంగ్రెస్ నుంచి టిక్కెట్లు దక్కాయి. రేపల్లె, బాపట్ల, తెనాలి, సత్తెనపల్లి సీట్లను ప్రకటించాల్సి ఉంది. గుంటూరు లోక్‌సభ, మంగళగిరి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గాలను ఇండియా బ్లాక్‌లోని భాగస్వామ్య పక్షాలకు కేటాయించే విషయంపై చర్చలు జరుగతు న్నందున ఈ స్థానాలను పెండింగ్‌లో పెట్టినట్టు తెలిసింది.

వైసిపి ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్న ముస్లిములు, క్రిస్టియన్లు ఎన్‌డిఎ వైపు వెళ్లేందుకు ఇష్టపడకపోవడం వల్ల తమ పార్టీ వైపు మొగ్గుచూపుతారని కాంగ్రెస్ నాయకులు అంచనా వేస్తున్నారు. ఇందువల్ల 2019 కంటే కాంగ్రెస్‌కు ఓట్ల శాతం గణనీయంగా పెరుగుతుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. జాతీయ స్థాయి అంశాలతోపాటు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుమార్తె షర్మిల రాష్ట్రంలో పిసిసి అధ్యక్షురాలిగా ఉండటం వల్ల గత ఆరు నెలల్లో కాంగ్రెస్‌కు కొంత ఉత్సాహం వచ్చింది. అంతేగాక కాంగ్రెస్ మేనిఫెస్టోలోని అంశాలు కూడా పేద వర్గాలను ఆకట్టుకుంటున్నాయని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి రూ.లక్ష, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రూ.500 గ్యాస్ సిలిండర్, తెలంగాణ, కర్నాటకలో అమలు చేసిన ఆరు సూత్రాల సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ఆ పార్టీ నాయకులు సోషల్ మీడియా వేదికగా ప్రచారాన్ని ముమ్మరం చేశారు. బిజెపికి వ్యతిరేకంగా ఇతర పార్టీలను కూడగట్టుకుని నరేంద్ర మోడీని గద్దె దింపడమే లక్ష్యంగా పావులు కదుపుతున్న కాంగ్రెస్ వామపక్షాలు, ఆమ్‌ఆద్మీ పార్టీలతో పొత్తు పెట్టుకుని ఎన్నికల్లో పోటీ చేయడం వల్ల ప్రధాన రాజకీయ పక్షాలుగా ఉన్న ఎన్‌డిఎ కూటమి, వైసిపి అభ్యర్థుల విజయావకాశాలపై తీవ్ర ప్రభావం చూపేందుకు సన్నద్ధమవుతోంది.

బాపట్ల ఎంపీ అభ్యర్థి జెడి శీలం, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి జి.అలెగ్జాండర్ సుధాకర్, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ మస్తాన్‌వలి

గుంటూరు ఐజి, పల్నాడు ఎస్‌పిపై బదిలీ వేటు

ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు - త్వరలో నూతన అధికారుల నియమాకానికి కసరత్తు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

బొప్పూడి సభ వద్ద భద్రతా ఏర్పాట్ల పరిశీలనలో గుంటూరు, ఐ.జి పాలరాజ్, పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి (ఫైల్)

పాలనాపరంగా పలువిమర్శలను ఎదుర్కొంటున్న గుంటూరు రేంజి ఐజి పాలరాజ్, పల్నాడు ఎస్‌పి రవిశంకర్‌రెడ్డిని బదిలీ చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చిలకలూరిపేట పర్యటన సందర్భంగా గతనెల 17న జరిగిన అసాధారణ సంఘటనలకు బాధ్యులుగా పేర్కొంటూ ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. శాంతిభద్రత పరిరక్షణలోనూ పల్నాడు ఎస్‌పి పనితీరు సరిగా లేదని గతంలోనే అనేక విమర్శలు వచ్చాయి. ఇటీవల మాచర్ల వద్ద ఒక కారు దగ్ధం ఘటనపై ఎస్‌పిని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ స్వయంగా పిలిచి వివరణ తీసుకున్నారు. పల్నాడులో శాంతిభద్రతల ఘటనలకు సంబంధించి కూడా నిష్పక్షపాతంగా చర్యలు చేపట్టడం లేదని ఎస్‌పి రవిశంకర్‌రెడ్డిపై ఆరోపణలు వచ్చాయి. రెండేళ్లుగా టిడిపి వారిని లక్ష్యంగా చేసుకుని వైసిపి వారు దాడులు చేస్తే వాటిని అరికట్టకపోతే వాటిని వ్యక్తిగత వివాదాలని చాలా తేలిగ్గా కొట్టిపారేడం మరింత వివాదానికి దారితీసింది. పలువురు టిడిపి కార్యకర్తలు హత్యకు గురికాగా మరికొంతమంది తీవ్రంగా గాయపడినా పోలీసులు సకాలంలో స్పందించక పోవడంపై టిడిపి చాలా కాలంగా అధికారులపై గుర్రుగా ఉంది.

ఎన్‌డిఎ తో పొత్తు తరువాత నేరుగా పలు ఘటనలను ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకువెళ్లడంతో టిడిపి సఫలీకృతమైంది. అంతేగాక ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పర్యటనకు సంబంధించి కూడా పోలీసుశాఖ ఉదాశీనత దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. చిలకలూరిపేట మండలం బొప్పూడి వద్ద గతనెల 17న జరిగిన ప్రజా గళం సభలో భద్రతా వైఫల్యాలపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ వ్యవహారంలో పోలీసు ఉన్నతాధికారులు నిబంధనల మేరకు వ్యవహారించకుండా పాస్‌ల జారీ ప్రక్రియను మూడు పార్టీలకు కలిపి అప్పగించడం వల్లే అనేక సమస్యలు వచ్చాయన్న వాదన నిఘా వర్గాలు గుర్తించాయి. ఎన్నికల కోడ్ ఉన్నా ప్రధాన మంత్రి పాల్గొనే సభలో భద్రతా, ప్రొటోకాల్ మొత్తం జిల్లా అధికారుల ▶ 2లో

మద్యం, నగదు సీజ్

ప్రజాశక్తి-గుంటూరు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గుంటూరు జిల్లాలో మంగళవారం ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు సంబంధించి నిర్వహించిన తనిఖీల్లో నగదు, మద్యం, తదితరాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో 19.5 లీటర్ల మద్యం (విలువ రూ.6,200), తాడికొండ నియోజకవర్గ పరిధిలో రూ.1,24,350 నగదు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలో పార్టీ టవల్స్, 500 పాంప్లేట్స్ (విలువ రూ.1400), గుంటూరు తూర్పు నియోజకవర్గ పరిధిలో రూ.9,05,000, రూ.1,75,000 నగదు సీజ్ చేశారు. జిల్లాలో ఎన్నికల నేపథ్యంలో జరిగిన తనిఖీలలో ఏప్రిల్ 2వ తేది సాయంత్రం 6 గంటల వరకు రూ.కోటి 84 లక్షల 77 వేల 900 విలువైన నగదు, మద్యం, ఇతర వస్తువులను సీజ్ చేశారు.

నేటి నుండి 6 లోగా పింఛన్ల పంపిణీ

- వాలంటీర్లు, ప్రజాప్రతినిధుల జోక్యం ఉండకూడదు
- సచివాలయాల వద్ద నీరు, టెంట్లు, కుర్చీలు ఏర్పాటు చేయాలి
- అధికారులకు పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

బుధవారం మధ్యాహ్నం నుండి 6వ తేదీలోగా సామాజిక పింఛన్ల పంపిణీని నూరుశాతం పూర్తి చేయాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశించారు. ఈ అంశమై ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, మండల అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్ నుండి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. లబ్ధిదార్లలో అవగాహన కల్పించేలా టామ్‌టామ్ (ప్రచారం) చేయాలని, సచివాలయానికి వచ్చేవారిని సచివాలయం వచ్చి తీసుకునే విధంగా, వృద్ధులు వికలాంగులు వారి ఇంటి వద్దనే పొందే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి క్లస్టర్‌కు ప్రత్యేకాధికారిని నియమించి పర్యవేక్షించాలన్నారు. నిబంధన తెలిపే విధంగా సచివాలయాల వద్ద నోటీసు బోర్డులలో వివరాలు ఉంచాలన్నారు. ఎండ తీవ్రతను నేపథ్యంలో సచివాలయం వద్ద తాగునీరు, టెంటు వసతి, కుర్చీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఉదయం 6 నుంచి 10 గంటల వరకు సాయంత్రం 4 గంటల నుండి 10 గంటల వరకు ఎండ తీవ్రత లేని వేళల్లో పింఛన్లు పంపిణీ ▶ 2లో

బిజెపిది మేకపోతు గాంభీర్యమే

- ఆ పార్టీ హామీనిచ్చిన నల్లధనం, ఉద్యోగాలు ఎక్కడ?
- రాజ్యసభ మాజీ సభ్యులు పి.మధు
- ఇండియా బ్లాక్ పార్టీల అభ్యర్థులను గెలిపించాలని పిలుపు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

నల్ల ధనం వెలికితీసి ప్రజల ఖాతాల్లో జమ చేస్తామని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, ఇతర అనేక హామీలనిచ్చిన బిజెపి వాటిల్లో ఏ ఒక్కదాన్నీ అమలు చేయలేదని రాజ్యసభ మాజీ సభ్యులు పి.మధు అన్నారు. మండలంలోని నూతక్కిలో సిపిఎం విస్తృత సమావేశం ▶ 2లో

మున్సిపల్ కమిషనర్‌కు రాజీనామా పత్రాలిస్తున్న వాలంటీర్లు

వార్డు వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి పట్టణంలో 8వ వార్డు సచివాలయం పరిధిలోని 25, 26 వార్డులకు చెందిన 16 మంది వాలంటీర్లు మంగళవారం రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలు, ఆర్థిక ఇబ్బందులతో రాజీనామా చేసినట్లు రాజీనామా లేఖల్లో పేర్కొన్నారు రాజీనామా పత్రాలను మున్సిపల్ కమిషనర్ కె.షమీకి అందచేశారు.

రంజాన్ వేళలు

ఇఫ్తార్ (బుధవారం సాయంత్రం) : 6.26

సహరీ (గురువారం ఉదయం) : 4.44

నేటి నుండి 6 లోగా పింఛన్ల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టాలన్నారు. పింఛన్లు పంపిణీలో వాలంటీర్లు, ప్రజాప్రతినిధుల జోక్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ఆధార్‌తో మాత్రమే పింఛనివ్వాలన్నారు. పింఛన్లు పంపిణీ చేసే వారి వద్ద అథారిటీ లెటర్లు విధిగా ఉంచుకోవాలని చెప్పారు. ఏప్రిల్ 10న ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతులు ఉంటాయని తెలిపారు. ఎఫ్ఎస్‌టి టీములు తరచూ పర్యటిస్తూ ఉండాలని, 85 ఏళ్ల పైబడిన వారికి, వికలాంగులకు హోం ఓటింగ్ కల్పించే విధంగా 12డీ ఫారాలను బిఎల్వోలతో అందించాలని చెప్పారు. వేసవి తీవ్రత నేపథ్యంలో అవసరమైన చోట చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇంటింటికీ పింఛన్ల పంపిణీ చేపట్టాలి

ప్రజాశక్తి - పెదకూరపాడు

సామాజిక పింఛన్లను గతంలో మాదిరిగానే ఇంటి వద్దే పంపిణీ చేయాలని పెదకూరపాడు నియోజకవర్గ కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంపిడిఒ మల్లేశ్వరికి టిడిపి జిల్లా జిల్లా కార్యదర్శి అర్తిమళ్ళ రమేష్‌తో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం విలేకర్లతో ప్రవీణ్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వాలంటీర్లను నగదు తదితర వాటిని పంపిణీ చేయడానికి వీలులేదని, ఈ నేపథ్యంలో ఇంటింటికి పింఛన్ల పంపిణీ కోసం సచివాలయాలు, పంచాయితీ ఉద్యోగుల సేవలను వినియోగించుకోవాలని కోరారు. సచివాలయాల వద్దకే లబ్ధిదార్లు వెళ్లాలనే ఉత్తర్వులను రద్దు చేయాలన్నారు. పింఛన్లు పంపిణీ చేయలేకపోవటానికి చంద్రబాబు నాయుడు కారణమని వైసిపి చేస్తున్న ఆరోపణలను ఖండించారు. కార్యక్రమంలో న్యాయవాది ఎస్.నాగేశ్వరరావు, అజీముల్లా, ఎం.సాగర్, జె.రఘు, రత్న, ముంతాజ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఈపూరు : సామాజిక పింఛన్లను సకాలంలో అందించాలని మండల పరిషత్ కార్యాలయంలో టిడిపి నాయకులు వినతిపత్రం ఇచ్చారు. టిడిపి మండల అధ్యక్షులు టి.బాలయ్య, నాయకులు ఆర్.జగ్గారావు, జి.వెంకయ్య, బి.సైదులు, కె.కోటేశ్వరరావు, ఆర్.మురళి ఉన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల రూరల్ : ఇంటింటికి వెళ్ళి పింఛన్లు అందివ్వాలని టిడిపి, జనసేన పార్టీల మండల అధ్యక్షులు నేరేటి వీరాస్వామి, గుండెబోయిన సాంబశివరావులు మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏవో లావణ్యకు వినతిపత్రం అందించారు. రామిశెట్టి సైదారావు, రామ్ సింగ్ నాయక్ పాల్గొన్నారు.

బహ్మారెడ్డి కుటుంబం ప్రచారం

ప్రజాశక్తి - మాచర్ల

కూటమి బలపర్చిన టిడిపి మాచర్ల ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు పార్టీ నాయకులతో కలిసి మండల కేంద్రమైన రెంటచింతలలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. మాచర్ల నియోజకవర్గంలో ఆరాచక పాలన పోవాలని అన్నారు. బ్రహ్మారెడ్డి సతిమణి శోభారాణి, కుమారుడు గౌతమ్‌రెడ్డిలు నాయకులు, కార్యకర్తలు వెంట రాగ ఇంటింటి ప్రచారం చేపట్టారు. మాచర్ల పట్టణంలో 8వ వార్డులో దేశం పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందజేశారు. నాయకులు వై.మల్లికార్జునరావు, కె.దుర్గారావు, వై.కేశవరెడ్డి, విద్యాధరణి మురళి, ఎన్.గురవారెడ్డి, ఎం.వాసు, కె.శివ, మంజుల ఆంజి, వీరు, వేణు, బి.శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

నిషేధిత విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రైతులు విత్తన కొనుగోలు సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని గుర్తింపు పొందిన డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేసి రసీదు పొందాలని పంట కాలం ముగిసేవరకు రసీదు విత్తన సంచులు భద్రపరచాలని రాష్ట్ర వ్యవసాయ కమీషనరేట్ కార్యలయ అధికారి ఏ. మద్దిలేటి అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలో గల విత్తన దుకాణాలలో మంగళవారం స్థానిక వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. విత్తన డీలర్లతో మద్దిలేటి మాట్లాడుతూ దుకాణాలలో స్టాక్ రిజిస్టర్ స్టాక్ బోర్డు తయారీ తేదీ, కాలం ముగిసే తేదీ ముద్రణ ధర తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు.

రికార్డులు తనిఖీ చేస్తున్న అధికారులు

రికార్డులలో వివరాలకు బోర్డుపై నమోదు చేసిన వివరాలలో వ్యత్యాసం ఉంటే నిల్వలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. విత్తన దుకాణ దారులు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం నిషేధించిన గ్లైసిల్ బిటి పత్తి విత్తనాలు క్రయవిక్రయాలు జరిపితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని దుకాణం లైసెన్సులు రద్దు చేస్తామన్నారు. నకిలీ విత్తనాలను అరికట్టేందుకు తరచుగా దుకాణాలలో తనిఖీలు చేస్తామన్నారు. ఆయా విత్తనాల అమ్మకం కొరకు ఆయా కంపెనీల అమ్మకపు అనుమతి పత్రం తప్పనిసరిగా అందుబాటులో ఉంచుకోవాలని అధికారులు తనిఖీలకు వచ్చినపుడు రికార్డులు ఇతర పత్రాలు చూపించాలన్నారు. రైతులకు తప్పనిసరిగా నాణ్యమైన విత్తనాలు ప్రభుత్వం గుర్తింపు విత్తనాలను మాత్రమే విక్రయించాలన్నారు. నిషేధిత విత్తనాలను అరికట్టేందుకు తరచు ట్రాన్స్పోర్ట్ కార్యాలయాలపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిఘా విభాగాన్ని ఏర్పాటు చేయాలన్నారు.తనిఖీలలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అధికారి బివి సురేష్ రెడ్డి, ఏడిఏ మస్తానమ్మ, ఏఓ నరేంద్రబాబు, వ్యవసాయ విస్తరణ అధికారులు బ్రహ్మయ్య ,హరివినయ్ మస్తాన్ వలి తనిఖీలలో పాల్గొన్నారు.

బిజెపిది మేకపోతు గాంభీర్యమే

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. మధు మాట్లాడుతూ బిజెపిది మేకపోతు గ్యాంభీర్యం మినహా దానికి దేశంలో ఎక్కడా సానుకూల పరిస్థితుల్లేవన్నారు. ప్రజలకు ఏం చేసిందో చెప్పుకోవడానికి ఒక్కటీ లేదన్నారు. ఎలక్ట్రోరల్ బాండ్ల అవినీతిలో నిండా మునిగిన బిజెపి దాన్ని కప్పిపుచ్చుకోవడానికి, ప్రజల ఆలోచనలను మరల్చడానికి ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ అరెస్టును తెరమీదకు తెచ్చిందని విమర్శించారు. ప్రత్యేక హోదా ఇవ్వని, విభజన హామీలు అమలు చేయని పార్టీకి రాష్ట్రంలోని అధికార ప్రతిపక్షాలు మద్దతివ్వడం సిగ్గు చేటన్నారు. ఇండియా బ్లాక్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య మాట్లాడుతూ జాతీయ వనరులన్నింటిని కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా బిజెపి ప్రభుత్వం అమ్ముతోందని విమర్శించారు. రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టు, రాజధాని నిర్మాణం, కడప స్టీల్ ఫ్యాక్టరీ, దుగ్గరాజుపట్నం పోర్టు, కేంద్ర విద్యా సంస్థలు ఇవేవీ కూడా అమలు చేయకుండా అన్యాయం చేసిందని అన్నారు. రాజధాని శంకుస్థాపనకు వచ్చిన ప్రధాని మోడీ చెంబుడు నీళ్ల పిడికెడు మట్టి ఇచ్చి ఆంధ్రప్రజల ఆత్మగౌరాన్ని దెబ్బతీశారని అన్నారు. బిజెపి పాలనలో ధరలు విపరీతంగా పెరిగి ప్రజల జీవనం దుర్భరమైందన్నారు. కార్పొరేట్లకు అనుకూలంగా చట్టాలను మారుస్తున్నారని, కార్మికుల హక్కులను హరిస్తున్నారని విమర్శించారు. పంటలకు మద్దతు ధర కల్పిస్తామనే హామీనీ తుంగలోతొక్కారన్నారు. ఢిల్లీలో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతుల ఆందోళన చేస్తుంటే నిరంకుశంగా అణచివేయడానికి యత్నించిందన్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోందని, దేశ ఐక్యతకు భంగం కలిగే విధంగా మతఘర్షణలు సృష్టిస్తోందని మండిపడ్డారు. ఈ పరిస్థితుల్లో బిజెపిని ఓడించి రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి కూటమి కట్టిన టిడిపి, జనసేనను, నిరంకుశ వైపిపిని ఓడించి ఇండియా బ్లాక్ పార్టీల అభ్యర్థును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇ.అప్పారావు, నాయకులు కె.అజయ్ కుమార్, బి.జానారెడ్డి, వి.భారతి, సుబ్బారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, గోపి, సీత మహాలక్ష్మి, లాజరు పాల్గొన్నారు.

గుంటూరు ఐజి, పల్నాడు ఎస్‌పిపై బదిలీ వేటు

(మొదటి పేజీ తరువాయి)

పర్యవేక్షణలోనే జరగాలని సభకు రెండు రోజులముందే ఎస్‌పిజి అధికారులు పల్నాడు జిల్లా ఉన్నతాధికారులకు సూచించినా వారు పెడచెవిన పెట్టారనే విమర్శలున్నాయి.

సభా వేదికకు ముందు భాగంగా కొంత ఖాళీ స్థలం (డిజోన్) విడిచి పెడతారు.ఆ తరువాత గ్యాలరీల్లో అధికారికంగా జారీ చేసిన పాస్ హోల్డర్లు కూర్చునేలా మూడు గ్యాలరీలు ఏర్పాటు చేస్తారు. ప్రధానంగా ప్రజా ప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు ఒక గ్యాలరీ, ఉన్నతాధికారులు, జిల్లా యంత్రాంగం ఒక గ్యాలరీ, మీడియాకు ఒక గ్యాలరీని ఏర్పాటు చేస్తారు. ఈ మూడు గ్యాలరీల్లో ఉండే వారికి జిల్లా ఉన్నతాధికారులు పాస్ జారీ చేస్తారు. అయితే ప్రజాగళం సభలో ప్రధాని పాల్గొంటున్నా ఉన్నతాధికారులు అధికారికంగా ఎటువంటి పాస్‌లు జారీచేయలేదు. దీంతో టిడిపి, జనసేన, బిజెపి సంయుక్తంగా పాస్‌లుజారీ చేశాయి. వీటిపై పార్టీ గుర్తులు తప్ప ఎటువంటి అధికారిక ముద్ర, సంతకం లేవు. మూడుపార్టీలకు చెందిన వారి కోసం వివిఐపి, విఐపి, మీడియా పేరుతో పాస్‌లు ఆయా పార్టీలు తమ అనుచరులకు, మీడియాకు ఇష్టానుసారంగా పంపిణీ చేశాయి. దీంతో సాధారణ కార్యకర్తలు సైతం ప్రధాని సభా వేదికకు అతి దగ్గరలో డి.జోన్‌కు సమీపంలో ఆశీనులయ్యారు. ఈ గ్యాలరీల్లోకి పరిమితి లేకుండా ఎక్కువ మందిని అనుమతించడం వల్ల తీవ్ర తొక్కిసలాట జరిగింది. గ్యాలరీల్లో కూర్చునే అవకాశం లేక కొంత యువకులు మైకులు, విద్యుత్ వైర్లు కట్టిన స్తంభాలు ఎక్కి కూర్చున్నారు. కొంతమంది ఆకతాయిలు తమ ముందు ఉన్న కార్యకర్తలను పిలిచేందుకు వాటర్ బాటిల్స్‌ను విసరడాన్ని కేంద్ర భద్రతా విభాగం తీవ్రంగా పరిగణించింది. వాటర్ బాటిల్స్ విసరడం వల్ల వేదికపైన ఉన్న ప్రధాన మంత్రిపైకి విసురుతున్నారనే భావనతో ఎస్‌పిజి అధికారులు ఆందోళనకు గురయ్యారు.

సభలో పలు గ్యాలరీల్లోకి కార్యకర్తలు, సాధారణ ప్రజలు చొచ్చుకొని వస్తున్నా నియంత్రించడంలో పోలీసు అధికారులు పట్టిపట్టన్నట్టు వ్యవహరించారు. దీంతో చాలామంది ఊపిరాడక ఇబ్బందిపడ్డారు. పోలీసు ఉన్నతాధికారులు, దిగువ స్థాయి అధికారులు,వాలంటీర్లు నిర్వహణా లోపం వల్ల పలు గ్యాలరీల్లోకి సాధారణ ప్రజలు చొచ్చుకుని వచ్చారు. ప్రధాని సభా వేదికకు ముందు సాధారణ ప్రజలు,అనధికారిక పాస్ హోల్డర్లను కూర్చోడానికి అనుమతించడం భద్రతా వైఫల్యానికి కారణంగా అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికల ప్రచార సభ అయినా కనీస భద్రత ప్రమాణాలను పాటించడంలో అధికారులు వైఫల్యం చెందారని కేంద్ర ఎన్నికల కమిషన్‌కు నివేదికలు వెళ్లాయి. సభ జరుగుతున్న సమయంలో బాటిళ్ల గ్యాలరీల్లోకి విసరడం, లైట్ టవర్స్ ఎక్కేయడం, మైక్‌సెట్ పైకి జనం దూసుకురావడం, ప్రధాని ఉన్న సమయంలోనే జనం వేదికకు సమీపంలోకి రావడం వంటి ఘటనను కేంద్ర ప్రభుత్వం కూడా తీవ్ర తప్పిదంగా భావించింది. ప్రధాన మంత్రి సభలో ఉన్నారని తెలిసి కూడా పోలీసు అధికారులు తగిన రీతిలో భద్రతా చర్యలు తీసుకోవడంలో వైఫల్యం చెందారనే విమర్శలను గుంటూరు రేంజి ఐ.జి. పాలరాజ్, ఎస్‌పి రవిశంకర్‌రెడ్డి మూటగట్టుకున్నారు.

ఘనంగా చలపతి ఫార్మసీ వార్షికోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు : లాంలోని చలపతి ఫార్మసీ కాలేజి 20వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందచేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథి నాట్కో ఫార్మా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రసిడెంట్ నన్నపనేని సదాశివరావు మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా నాట్కో కంపెనీయే అతి ప్రమాదకరమైన క్యాన్సర్ వ్యాధికి ఔషధ రూపకల్పన చేసిందన్నారు. ఔషద తయారీ ప్రక్రియ, పరిశోధనా రంగంలో భారత దేశం ముందంజలో ఉందని, ఔషద ఉత్పత్తి, ఎగుమతిలో ఎన్నో ప్రాంతాలకు దిక్సూచిగా ఉందన్నారు. బయోఫోర్ ఫార్మాస్యూటికల్స్ వ్యవస్థాపకులు డాక్టర్ ఆర్.జగదీష్‌బాబు మాట్లాడుతూ కలరా, స్వైన్‌ఫ్లూ, కరోనా ఇలా ప్రతి వందేళ్లకు ఏదో ఒక ఉపత్కరం సంభవిస్తుందని, ఇటువంటి విపత్కర సందర్భాల్లో కొత్త ఔషదాల రూపకల్పన చేసి, ఫార్మారంగం ప్రజల సామాజిక బాధ్యతను కూడా అలవరుచుకొని కొత్త ఔషదాలను కనుగొని జీవనాడికి సేవలు అందించాలన్నారు. జిజిహెచ్ సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ నూతన టెక్నాలజీతో పలు దేశాలతో దీటుగా అన్ని రంగాల్లో దేశం పోటి పడుతున్న తరుణంలో ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో మూఢనమ్మకాలు, మతాలు వంటి మూఢాచారాలను నమ్మటం బాధాకరమన్నారు. బాంబే కాలేజి ఆఫ్ ఫార్మసీ ప్రొఫెసర్ డాక్టర్ అల్కాముఖని మాట్లాడుతూ ముందు తరాలకు మనం అందించగలిగేది విలువైనది ఆరోగ్యం మాత్రమేనని అన్నారు. ఆరిజన్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ అనూప్‌కుమార్ మాట్లాడుతూ విద్యలో నాణ్యత పెంచటానికి అవసరమైన పాఠ్యప్రణాళికలు రూపొందించాలన్నారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ కోవిడ్ తర్వాత ఫార్మారంగం అత్యంత వేగంగా అభివృద్ధి చెందిందన్నారు. విద్యార్థులు ఫార్మారంగంలో విస్తృత పరిశోధనలు జరపాలన్నారు. జిజిహెచ్ ప్రొఫెసర్ డాక్టర్ వి.అరుణ, జిజిహెచ్ నాట్కో కోఆర్డినేటర్ వై.అశోక్‌కుమార్, ఫామ్ న్యూట్రామెల్లెట్స్ ఫుడ్ వ్యవస్థాపకులు జి.సైలేష్, సిటీ నటులు డాక్టర్ రవిప్రకాష్, న్యూట్రిఫైడ్ టుడే ఎగ్జిక్యూటివ్ డాక్టర్ డి.నవ్య హాజరయ్యారు. కార్యక్రమానికి చలపతి విద్యాసంస్థల అధినేత వై.వి.ఆంజనేయులు, సెక్రెటరీ వై.సుజిత్‌కుమార్ అధ్యక్షత వహించగా, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'చలపతి రిపోజిటరీ సర్వీసు పోర్టల్' ఆవిష్కరించారు. అనంతరం అవార్డులు అందచేశారు.

తూనికలు కొలతల శాఖ అధికారులు తనిఖీలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : సత్తెనపల్లి పట్టణంలో పలు దుకాణాల్లో తూనికలు కొలతల శాఖ అధికారులు మంగళవారం తనిఖీలు చేశారు. బేకరీలు, కూల్‌డ్రింక్స్ విక్రయ దుకాణాలు, ఆటోమోబైల్ దుకాణాల్లో తునికల కొలతల ఇన్‌స్పెక్టర్ షేక్ జాన్‌సైదా తనిఖీలు చేశారు. ఎంఆర్‌పి కంటే ఎక్కువ ధరకు శీతల పానీయాలు విక్షయిస్తున్నట్లు గుర్తించారు. బేకరీల్లో ఉండాల్సిన బరువుకంటే 150 గ్రాములు తక్కువ ఉన్నట్లు గుర్తించారు. మొత్తం 10 కేసులు నమోదు చేశారు.

హాఫ్‌పేటలో బస్సు బీభత్సం

ద్విచక్ర వాహనం, కారును ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

ప్రమాదంలో నుజ్జు నుజ్జయిన కారు - ఇద్దరికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి రూరల్ ప్రాంతంలో మంగళవారం రోడ్డు ప్రమాదం సంభవించింది. హనుమాన్ పాలెం నుంచి గుంటూరు వెళుతున్న ఆర్టిసి బస్సు ఖాజి పేట హాఫ్ పేట మధ్యలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనంతో పాటు వెనుక వస్తున్న కారును ఢీకొట్టడంతో ఘోర ప్రమాదం జరిగింది. ద్విచక్రవాహనంపై వెనుక ఉన్న వ్యక్తితో పాటు కారులో ప్రయాణిస్తున్న వ్యక్తి తీవ్ర గాయాలు పాలయ్యారు. స్పందించిన గ్రామస్తులు క్షతగాత్రులను గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడమే ప్రమాదానికి ప్రధాన కారణమని తెనాలి రూరల్ ఎస్సై పి కోటేశ్వరరావు తెలిపారు. వన్ వే మార్గంలో ఓవర్టేక్ చేయడానికి ప్రయత్నించే క్రమంలో ఎదురుగా వస్తున్న వాహనాలను ఢీ కొట్టడంతో ద్విచక్రవాహనంతో పాటు కారు నుజ్జునజ్జయింది. స్థానికులు సహకారంతో కారు తలుపులను అతి కష్టంపై తీసి ప్రమాదానికి గురైన క్షతగాత్రుణ్ణి బయటకు తీశారు. ఒకరికి కాలు, మరొకరికి చేయి విరిగినట్లు డాక్టర్లు తెలిపారు. నిర్లక్ష్యంగా బస్సు నడిపిన డ్రైవర్ పై రూరల్ పోలీసులు కేసునమోదు చేసి అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

ప్రమాదానికి కారణమైన బస్సు, నుజ్జు నుజ్జయిన కారు

నిందితులకు 15 రోజులు రిమాండ్

ప్రజాశక్తి - కొల్లిపర :కొల్లిపర మండలం మున్నంగి ఇసుక రీచ్ సమీపంలో జరిగిన దాడులకు సంబంధించిన కారణాలపై ఎంక్వయిరీ చేస్తున్నామని తెనాలి సబ్ కలెక్టర్ ప్రకార్ జైన్ తెలిపారు. మంగళవారం సబ్ కలెక్టర్ మున్నంగి ఇసుక రీచ్‌ని పరిశీలించారు. గత నెల 30వ తేదీన మున్నంగి ఇసుక రీచ్ సమీపంలోని జరిగిన దాడిలో గాయాల పాలైన వేమూరి రమేష్, వేమూరి అశోక్, కే మహేష్‌కి మోజెస్ కుటుంబ సభ్యులను కలిసి జరిగిన దాడి వివరాలు రాబట్టామన్నారు. మున్నంగి సర్పంచి వేమూరు దీనమ్మ అక్రమ ఇసుక త్రవ్వకాలు గొడవకు కారణం అన్నారు. కావున ప్రభుత్వం వెంటనే అక్రమ ఇసుక త్రవ్వకాలను ఆపివేయాలని సబ్ కలెక్టర్‌ను కోరారు. బాధితుల అభిప్రాయాలను నమోదు చేసి ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించాలని, మున్నంగి గ్రామంలో శాంతిభద్రతలు నెలకొనెల చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులు సూచించారు. దాడి కేసులో నిందితులైన వేమూరు మోషే రత్నబాబు సంజయ్‌ను కోర్టులో హాజరపరచగా 15 రోజుల రిమాండ్ విధించినట్లు డిఎస్పీ రమేష్ తెలిపారు. కార్యక్రమంలో తాసిల్దార్ ఎం శ్రీనివాసులు సిఐ వెంకటేశ్వర్లు కొల్లిపర ఎస్సై ఆర్ రవీంద్రారెడ్డి తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ రేపల్లె సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S No: 4/21

కూరపాటి @ గుడ్లదోన శైలజ. వగైరాలు.. వాదులు.

వర్సెస్

నీలం రజనీ దేవి. వగైరాలు ... ప్రతివాదులు.

To.

D5) పచ్చల శ్యామలాదేవి.
W/o జల్ది ఇస్మాయిల్ బాబు.
D6). జల్ది ప్రేమ సాగర్
S/o లేటు ఇస్మాయిల్ బాబు.
D7) జల్ది ప్రభువు వర్ధన్
S/o లేటు ఇస్మాయిల్ బాబు.
all are R/o. Door No 3-10-1-A.B. DRR ఆఫీసు దగ్గర 1/3 లైన్ పాత పట్టాభిపురం గుంటూరు, గుంటూరు జిల్లా అండ్ JCJ

పై నెంబర్ దావాలో మీకు శ్రీ కోర్టు వారి ద్వారా అనేక ప్రాయములు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక ఎవైడ్ చేయుచున్నందున మీకు పేపర్ ప్రకటన ద్వారా శ్రీ కోర్టు వారు దావా సామాన్లు తెలియజేయు నిమిత్తం ది.22-04-2024కు వాయిదా వేసి ఉన్నారు. అందుపై మీకు అభ్యంతరములు ఉన్న యెడల మీరు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై వాయిదాకు ఉదయం గం.10:30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట హాజరు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను లేనిచో మీ పరోక్షమున తీర్మానించ బడునని ఇందు ద్వారా మీకు తెలియ పరచడమైనది.

వాయిదా తేది:- 22-04-2024

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

దాసరి లక్ష్మీపతి
వాదుల తరపు న్యాయవాది
రేపల్లె.

ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరు నగరం హౌసింగ్ బోర్డు కాలనీ కాపురస్థురాలు పరంగి చక్రవర్తి భార్య పరంగి ధనలక్ష్మీ నుండి సంజాయిషీ పొంది యిచ్చుచున్న పేపరు ప్రకటన

ది.16-08-2023వ తేదీన నా క్లయింటు ఇంటి నుండి కొన్ని దస్తావేజులు ఉన్న బ్యాగ్ తీసుకొని జిరాక్స్ నిమిత్తం ఆటోలో ప్రయాణించి పట్టాభిపురం మెయిన్ గేటు దగ్గరకు వచ్చి చూడగా బ్యాగ్‌లో ఉన్న **డాక్యుమెంట్స్ నెం.3318/1996** ఒరిజినల్ కనపడలేదు. అప్పటి నుండి సదరు డాక్యుమెంట్సును పలుచోట్ల వెదికిననూ దొరికియుండలేదు. ఈ డాక్యుమెంట్సు ఎవరికైననూ దొరికిన యెడల ఈ క్రింది అడ్రసుకు తెలుపగలరు. తెచ్చియివ్వగలరు.

ANKALU VADALA B.Com.,LL.B
ADVOCATE,
D.No.3-30-15/14, Opp.Indian Bank,
Ring Road, A.S.R.Colony,
Gujjanagundla, Guntur-522006.

Court Notice

IN THE COURT OF THE HON'BLE III ADDL.JUNIOR CIVIL.JUDGE::GUNTUR

I.A No: 537/2022 and O.S.No: 1837/2022

Between:
Jonnala Venkata Reddy ...Petitioner/Plaintiff
AND
Nakka Nageswaramma & Others …Respondents/ Defendants

To,
R-2/D-2: Nakka Vijaya Lakshmi,
D/o.Late Koteswara Rao,
R-3/D-3: Nakka Vamsi Krishna,
S/o.Late Koteswara Rao,
Both are R/o.Near Krishna temple, Jangalapalli(Vil), Nadendla (Md), Guntur Dist., Presently Palnadu Dist.

పై నెంబరు దావా O.S No: 1837/2022 లో మరియు సదరు దావాలోని I.A No: 537/2022 లో 2 &3 వ ప్రతివాదులు/2 & 3 వ రెస్పాండెంట్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు/ నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:19-04-2024న ఉ.గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది:19-04-2024

లక్కిశెట్టి ప్రసాద్,
పిటీషనర్/వాది తరపు అడ్వకేట్,
గుంటూరు. సెల్:98485 90033

మహారాజశ్రీ గౌరవనీయులైన 4వ అదనపు సీనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో

I.A. 25/2023 in OS 750/2014

బిట్వీన్
చల్లా చినసైదులు ... పిటీషనరు/వాది
వర్సెస్
మహంకాళి వెంకటేశ్వర్లు ... రెస్పాండెంట్/ ప్రతివాది
టు
మహంకాళి వెంకటేశ్వర్లు, తండ్రి అప్పయ్య, 66 సంIIలు, డోర్ నెం. 18-42-67, 3వ లైను, సంగడిగుంట, గుంటూరు పోస్టు

పై నెంబరు దావాను రెస్టోర్ చేయమని కోరుచూ, యీ పిటీషన్‌ను సెక్షన్-5 లిమిటేషన్ యాక్ట్‌తో రెస్టోరేషన్ దాఖలు చేయుటకు జరిగిన ఆలస్యమును మన్నించమని కోరుచూ దాఖలు చేసిన పిటీషన్‌లో మీకు ఎన్నిసార్లు శ్రీ కోర్టువారు నోటీసులు పంపిననూ, తీసుకోకుండా కాలయాపన చేసినందున, శ్రీ కోర్టువారు మీ హాజరుకు ది. 29-4-2024న వాయిదా వేసినారు. కనుక మీరు ఆ రోజున ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచటమైనది.

వాయిదా : 29-4-2024

రాగిడి కాంతారావు,
పిటీషనరు తరపు న్యాయవాది, గుంటూరు.
సెల్ : 80081 41549

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు అయిన గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, కుంచనపల్లి గ్రామ కాపురస్తురాలైన శ్రీ రావిపూడి నాగేశ్వరరావుగారి కుమారై రావిపూడి పూజిత గారు ఇచ్చిన వివరముల మేరకు ఈ పబ్లిక్ నోటీసు జారీ చేయడమైనది.

నా క్లయింటు పేరిట ఉద్యోగ రీత్యా పశ్చిమ జర్మనీలో నివాసం వుంటున్న శ్రీ ఏలూరి రామారావు గారు ది.8-3-2024 న జనరల్ పవర్ ఆఫ్ అటార్ని వ్రాసి యివ్వగా దానిని గుంటూరు జిల్లా రిజిస్ట్రారు వారి కార్యాలయంలో వాలిడేషన్ చేయించు నిమిత్తం ది. 1-4-2024న ఎర్రబాలెం నివాసి మాణిక్యాల గోపిరాజుకు యివ్వగా, సదరు డాక్యుమెంటు తన హ్యాండు బ్యాగ్‌లో పెట్టుకొని తన మోటార్ బైక్ పై కుంచనపల్లి నుండి తాడేపల్లి బైపాస్ మార్గమధ్యలో బ్యాగ్ ఎక్కడో క్రింద పడిపోయినది. దానికొరకు ఎంత వెతుకులాడినా లభించ లేదు. కావున ఎవ్వరికైనా సదరు బ్యాగు అందులో వుంచబడిన జనరల్ పవర్ ఆఫ్ అటార్ని ఒరిజినల్ డాక్యుమెంటు లభ్యమైనచో దానిని నాకు గాని, పైన తెలియచేసిన నా క్లయింటుకుగాని తిరిగి యివ్వవలసినదిగా కోరుచున్నాము. తగు పారితోషికం యివ్వ గలము.

తేది : 2-3-2024

జి. రామకృష్ణ, అడ్వకేట్,
మెయిన్ బజారు, మంగళగిరి
సెల్ నెం: 9848504078

IN THE COURT OF THE HON'BLE II ADDL.SENIOR CIVIL JUDGE:: GUNTUR

I.A.No:538/2023 ,I.A.No.539/2023 & I.A.No.540/2023 in O.S.No:402 /2016

Between:
Chalimadugu Venkateswara Reddy @Venkateswarlu …. Petitioner /Plaintiff
And
Smt Chalimadugu Anjamma and Others ….Respondents/ Defendants

To,
R-10: Talakola Bujji,W/o.Yagi Reddy,
Pedda palakaluru (Post),
Chinna palakaluru (Civaru),Guntur Dist.

పై నెంబరు దావాలోని ఐ.ఎ.నెం: 538/2023, ఐ.ఎ.నెం: 539/2023& ఐ.ఎ.నెం:540/2023 లలో 10వ రెస్పాండెంటు అయిన మీకు నోటీసు నిమిత్తము శ్రీకోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ఆర్డరు వేస్తూ ది:11-04-2024కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజున ఉ.గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని,మీ తరపు వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణ లు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది: 11-04-2024

కోటంరాజు శేషచంద్రమౌళీశ్వరరావు,
పిటీషనర్ /వాది తరపు న్యాయవాది,
లాలుపురం రోడ్,గుంటూరు.

RV INSTITUTE OF TECHNOLOGY
Formerly CHEBROLU ENGINEERING COLLEGE
UGC - AUTONOMOUS
Approved by AICTE, New Delhi & Permanently Affiliated to JNTUK, Kakinada.
Chebrolu (P.O & Mandal),Guntur-522212 Ph.No: 9951222238,48,68
Email: principal@rvit.edu.in, rvitandhra@gmail.com Website : www.rvit.edu.in

WALK-IN-INTERVIEWS
Walk in interviews will be held for the position of
Professor/Associate/Assistant Professor
in the departments of ECE, CSE, H&S, Lab Programmers(CSE), Network Admin.
Qualifications: As per AICTE norms. Higher pay will be awarded for the deserving candidates. Salary as per UGC Scales With DA & HRA.

Venue: RV Institute of Technology Campus, Near Power Station, Chebrolu, Guntur.
Interview Dates: 05-04-2024, 06-04-2024, 07-04-2024
Time : 10:00 AM to 5:00 PM

KALYANI ADS

Note: Candidates are requested to attend the interview with copy of Resume, PAN Card, Aadhar Card, 2 Passport size Photos and Original Certificates. **PRINCIPAL**

HMKS & MGSM COLLEGE OF EDUCATION
(Affiliated to Acharya Nagarjuna University Guntur, AP Sponsored by Khaja Garib Nawaz Educational Society)
Kanagala (V), Cherukupalli (M), Guntur District. A.P. - 522 259.
Contact No : 8688728102, 9866766259 Web : www.hmksmgs.co.in email : mgs.hmks@gmail.com

Eligible candidates can attend for the **Spot Admissions & Category "B" Quota into B.Ed course** for the academic year **2023-2025** along with all original certificates on or before **12-04-2024**. Admissions are subject to the guidelines & approval of competent authority.
Sd/- Secretary & Correspondent

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, TENALI

O.S. NO. 393/2022 in E.P. No. 186/2023

Between :
Bank of India, Tenali Branch,
Tenali rep. by its constituted attorney Holder and Assistant General Manager Zonal Office, Vijayawada .....Plaintiff
And
Aluri Srinivas, S/o. Pulla Rao,
Aged about 34 years, D.No. 3-46-7,
Gowda colony, Jaggadiguntapalem, Tenali. ..... Defendant

NOTICE

పై నెంబరు దావాలో ఓ.యస్.నెం. 393/2022 ఇ.పి. నెం. 186/2023లో మీకు కోర్టు ద్వారాను, రిజిష్టర్డు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు సమన్లు చేయించిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు జారీ చేయవలసినదిగా శ్రీ కోర్టు వారు ఆర్డరు వేస్తూ ది. 08-04-2024న వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు అనగా ది.08-04-2024న ఉదయం గం. 10.30 నిమిషములకు మీరు స్వయంగా గానీ, మీ తరుపున లాయరు గారి ద్వారా గానీ కోర్టు వారి ఎదుట హాజరై, మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావా మరియు పైన తెల్పిన పిటీషనులో మీ పరోక్షమున విచారించి, తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా తేది: 08-04-2024

గొరికపూడి బాబూరావు,
తెనాలి. **వాది తరుపున న్యాయవాది, తెనాలి.**
తేది: 01-04-2024. **సెల్ నెం. 9440740044.**

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, TENALI

O.S. NO. 99/2022 in E.P. No. 137/2023

Between :
Bank of India, Tenali Branch,
Tenali rep. by its constituted attorney Holder and Assistant General Manager Zonal Office, Vijayawada .....Plaintiff
And
Chilakalapudi Madhusudhana Rao, S/o Sambasiva Rao, Aged about 41 years, D.No. 21-3-11/A, Pulipativari Street, Ramalingeswarapet, Tenali. .....Defendant

NOTICE

పై నెంబరు దావాలో ఓ.యస్.నెం. 99/2022 ఇ.పి. నెం. 137/2023లో మీకు కోర్టు ద్వారాను, రిజిష్టర్డు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు సమన్లు చేయించిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు జారీ చేయవలసినదిగా శ్రీ కోర్టు వారు ఆర్డరు వేస్తూ ది. 08-04-2024న వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు అనగా ది.08-04-2024న ఉదయం గం. 10.30 నిమిషములకు మీరు స్వయంగా గానీ, మీ తరుపున లాయరు గారి ద్వారా గానీ కోర్టు వారి ఎదుట హాజరై, మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావా మరియు పైన తెల్పిన పిటీషనులో మీ పరోక్షమున విచారించి, తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా తేది: 08-04-2024

గొరికపూడి బాబూరావు,
తెనాలి. **వాది తరుపున న్యాయవాది, తెనాలి.**
తేది: 01-04-2024. **సెల్ నెం. 9440740044.**

IN THE COURT OF THE HON'BLE FAMILY JUDGE AT VIJAYAWADA

F.C.O.P. NO.1166/2022

Between:
Sanikommu Tirupatamma ... Petitioner
AND
Sanikommu Yedukondalu ... Respondent

To,
Sanikommu Yedukondalu, S/o. Sambaiah, Masorry Mastry, R/o. D.No.9-149, Pollaiah Nagar, Kaza Village, Mangalagiri Mandal, Guntur Dist.

పై నెంబరు పిటీషన్‌లోని రెస్పాండెంట్ అయిన మీకు మీ యొక్క హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు నోటీసులు పంపినా తీసుకొనక కాలయాపన చేయు చున్నందున ఈ నోటీసు ద్వారా మీరు పై కోర్టు వారి ఎదుట ది.08-04-2024న ఉదయం గం.10.30 ని.లకు హాజరై ఆక్షేపణలు ఉన్న తెలుపుకోవలెను. లేనియెడల పిటీషన్ మీ పరోక్షమున తీర్మానింపబడును.

/// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ///

సానికొమ్ము తిరుపతమ్మ, పిటీషనర్

మహారాజశ్రీ గౌరవనీయులైన 4వ అదనపు సీనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో

I.A. 47/2023 in OS 750/2014

బిట్వీన్
చల్లా చినసైదులు ... పిటీషనరు/వాది
వర్సెస్
మహంకాళి వెంకటేశ్వర్లు ...రెస్పాండెంట్ / ప్రతివాది
టు
మహంకాళి వెంకటేశ్వర్లు, తండ్రి అప్పయ్య, 66 సంIIలు, డోర్ నెం. 18-42-67, 3వ లైను, సంగడిగుంట, గుంటూరు పోస్టు

పై నెంబరు దావాను రెస్టోర్ చేయమని కోరుచూ, పిటీషను దాఖలు చేసి మీకు కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ, తీసుకోకుండా కాలయాపన చేసినందున, శ్రీ కోర్టువారు మీ హాజరుకు ది. 29-4-2024న వాయిదా వేసినారు. కనుక మీరు ఆ రోజున ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచటమైనది.

వాయిదా : 29-4-2024

రాగిడి కాంతారావు,
పిటీషనరు తరపు న్యాయవాది, గుంటూరు.
సెల్ : 80081 41549

పత్రికా ప్రకటన

నా క్లయింట్ అయిన తెలంగాణ రాష్ట్రం, కె.వి.రంగారెడ్డి జిల్లా, హైదరాబాదు సిటీ, గచ్చిబౌలి, ఇందిరా నగర్, నర్మదా సరోవర్ అపార్టుమెంట్, ఫ్లాటు నెం. 405రు కాపురస్తులు **(లేటు) కొట్టే సుభాష్‌చంద్రబోస్ గారి కుమారుడు వెంకట నవీన్‌కుమార్** గారు తెలియజేయునది ఏమనగా,

తెలంగాణ రాష్ట్రం, సూర్యాపేట జిల్లా, నేరేడిచర్ల మండలం, నేరేడిచర్ల కాపురస్తులు **బొడ్డుపల్లి సుందరయ్య గారి కుమారుడు బొడ్డుపల్లి ఈశ్వర్** ఈక్రింది దిగువ షెడ్యూల్ ఆస్తిని క్రయము పొందుటకు నిర్ణయించుకుని విక్రయ స్వాధీన అగ్రిమెంటు చేయించుకున్నారు.

షెడ్యూలు ఆస్తి వివరములు

పల్నాడు జిల్లా, నరసరావుపేట రి.డి. వినుకొండ సబ్.డి., నూజండ్ల మండలము, చింతల చెరువు గ్రామపంచాయతీలోని చింతల చెరువు గ్రామ డి.నెం. 2-5-ఇ రు దాఖలా య. 4-00 ట్లును డి.నెం. 2-5రు దాఖలా య. 0-91 ట్లు వెరశి య. 4-91 ట్లు ఏక ప్లాటు భూమికి హద్దులు.

తూర్పు: ఇందురి నాగిరెడ్డి గారి భూమి.
పడమర: గుండ్లకమ్మ పోవు దారి.
ఉత్తరం: కొప్తం వెంకగమ్మ వగైరాల భూమి.
దక్షిణం: చింతల చెరువు నుండి తంగిరాల పోవు రోడ్డు.

కావున ఈ భూమికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు, తనఖాలు లేవని నా క్లయింటుకు తెలిపినారు. ఈ భూమి సంబంధించి ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల ఈ పేపరు ప్రకటన ఇచ్చి 14 రోజులలోపు నాకు గాని, నా క్లయింటుక గాని తెలియచేసుకోగలరు.

ఈడ్పుగంటి శ్రీనివాసబాబు
అడ్వకేట్, ఏలూరు
సెల్: 9177999444, 9440188498

అప్పుల జీవితం.. దినదిన గండం..

- మూణ్ణెల్లకు పైగా పెండింగ్‌లో మున్సిపల్ కార్మికుల జీతాలు
- అద్దెలు చెల్లించకుంటే ఇళ్లు ఖాళీ చేయాలని ఒత్తిళ్లు
- తిండికీ అప్పులు చేయాల్సిన దుస్థితి

ప్రకాశక్తి - చిలకలూరిపేట

మూడు నెలలకుపైగా తమకు జీతాలు రావడం లేదని, పండగ రోజుల్లో పిల్లలకు బట్టలైనా కొనలేని దుస్థితిలో ఉన్నామని మున్సిపల్ పారిశుధ్య కార్మికులు వాపోతున్నారు. జీతాలు పెంచి ఇస్తామని హామీనిచ్చినా చివరికి అసలు జీతం కూడా సరిగా ఇవ్వడం లేదని ఆగ్రహానికి గురవుతున్నారు. పట్టణంలో పారిశుధ్య విభాగంలో 30 మంది శాశ్వత ఉద్యోగులు ఉండగా, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన 250 మంది పని చేస్తున్నారు. ఔట్‌సోర్సింగ్ కార్మికులకు మూడు నెలలు దాటినా జీతాలింకా రాలేదు. ఈనెల కూడా ఇంకా జమవ్వలేదు. వీరంతా అద్దె ఇళ్లల్లో ఉండేవారే కావడం, అద్దెలు చెల్లించలేకపోవడంతో కొంతమంది ఇళ్లు ఖాళీ చేయాలని ఒత్తిడి తెస్తున్నారు. ఈ అవమానాలకు తోడు విద్యుత్ బిల్లులు, ఇంట్లో సరుకులు, పిల్లల చదువులు, డ్వాక్రా కిస్తీలు, ఇతర ఖర్చుల కోసమూ ఇతరు వద్ద చేయి చాచాల్సి వస్తోంది. ఒకరి వద్ద అప్పు తీర్చడానికి మరొకరి వద్ద అధిక వడ్డీకి అప్పులు చేయాల్సిన దుస్థితిలో కార్మికులు గడుపుతున్నారు.

పట్టణాన్ని శుభ్రంగా ఉంచే తాము ప్రశాతంగా నిద్రకూడా పోలేకపోతున్నామని, పిల్లలకు కడుపునిండా తిండి పెట్టలేకపోతున్నామని కార్మికులు వాపోతున్నారు. వీరికి గతంలో రూ.15 వేలు జీతం, రూ.6 వేలు హెల్త్ ఎలవెన్స్ వేర్వేరుగా ఇచ్చేవారు. ఈ మొత్తాన్ని రూ.5 వేలు పెంచి రూ.26 వేలు ఇవ్వాలని గతంలో సమ్మె చేశారు. అయితే హెల్త్ అలవెన్స్‌ను జీతంలో కలిపి రూ.21 వేలు ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించింది. అదే సందర్భంలో పండగ అదనపు బోనస్ కింద రూ.వెయ్యి కూడా ఇంత వరకు ఇవ్వలేదని, చివరికి జీతాలు కూడా పెండింగ్‌లో పెట్టారని సిఐటియు మండల కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు అన్నారు. సమ్మె కాలంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీతాల పెండింగ్‌పై మున్సిపల్ కమిషనర్ సిహెచ్ గోవిందరావును సంప్రదించగా సిఎస్ఎంఎఫ్ ప్రస్తుతం పనిచేయటం లేదని, డబ్బులున్నా ఇవ్వలేని పరిస్థితి నెలకొందని చెప్పారు. సిఎస్ఎంఎఫ్ పని చేయడం ప్రారంభించిన వెంటనే జీతాలిస్తామని చెబుతున్నారు.

ఆదాంకు నివాళులర్పిస్తున్న పి.వెంకటేశ్వర్లు తదితరులు.. ఇన్‌సెట్లో మృతుడు ఆదాం (ఫైల్)

రిక్షా యూనియన్ అధ్యక్షులు ఆదాం మృతి

ప్రకాశక్తి - చిలకలూరిపేట

పట్టణంలోని రిక్షా కార్మిక సంఘ యూనియన్ పెదనందిపాడు బస్టాండ్ రిక్షా సెంటర్ కమిటి అధ్యక్షులు దార్ల ఆదాం (72) దండమూడిలోని తన నివాసంలో సోమవారం రాత్రి గుండెపోటుతో మరణించారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలున్నారు. ఆదాం పెదనందిపాడు బస్టాండ్ రిక్షాస్టాండ్ యూనియన్ అధ్యక్షులుగా 30 ఏళ్ల నుండి పని చేస్తున్నారు. భౌతికకాయాన్ని సిఐటియు మండల కన్వీనర్ పి.వెంకటేశ్వర్లు మంగళవారం సందర్శించి నివాళు లర్పించారు. రిక్షా కార్మికుల సమస్యలపై ఆదాం ఎంతో కృషి చేశారని, వారి పోరాటాలతోపాటు ఇతర ప్రజా సమస్యలపై జరిగే పోరాటాలనూ బలపర్చారని గుర్తు చేశారు. నివాళులర్పి ంచినవారిలో రిక్షా యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కె.నాగేశ్వరరావు, పి.సుబ్బారావు, బి.కోటానాయక్ తదితరులున్నారు.

సరుకులు పంపిణీని పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

రేషన్ సరుకులు, బియ్యం పట్ల చులకన భావం వద్దు : జెసి

ప్రజాశక్తి-మాచర్ల

రేషన్ సరుకులు, బియ్యం పట్ల చులకన భావం వదిలి ప్రతి ఒక్కరూ ఆహారంలో తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ చెప్పారు. మండలంలోని చింతలతండాలో ఎమ్‌డియు వాహనాల ద్వారా రేషన్ పంపిణీని ఆయన మంగళవారం తనిఖీ చేశారు. కార్డుదారులకు ఇచ్చే ఫోర్టిఫైడ్ బియ్యం, కందిపప్పు, పంచదార సరకులను పరిశీలించారు. ఎమ్‌డియు వాహనం లొకేషన్ పాయింట్స్ వద్ద ఆపి సరకులు ఇస్తున్నారా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. ఫోర్టిఫైడ్ బియ్యంలో ఐరన్, విటమిన్ బి 12, ఫోలిక్ యాసిడ్ కలిగి ఉండి ఆరోగ్యకరమైన బియాన్ని ఇతర సరుకులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, పోషకాలున్న ఈ సరుకులనే వండుకుని తినాలని సూచించారు.

మండుటెండలో నడిచివెళ్తున్న విద్యార్థినులు

చదువు కోసం.. నిత్య బాటసారులు..

ప్రజాశక్తి - మాచర్ల

వసతి గృహంలో ఉండి మంచి విద్యను అందుకుందామని, మాచర్ల పట్టణానికి చుట్టుపక్కల పలు గ్రామాలు నుండి చదువుకొరకు వచ్చిన విద్యార్థినులు అష్టకష్టాలు పడుతున్నారు. పట్టణంలోని మండాది రోడ్డులోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో ఉండి చదువుకోవటానికి వచ్చిన విద్యార్థినులు జిల్లా పరిషత్ బాలికల పాఠశాలకు రావాలంటే రెండు కిలో మీటర్లు నడవాల్సి వస్తుంది. రానూపోనూ రోజూ వారు నాలుగు కిలోమీటర్లు చదవుకోసం నడవాల్సిందే. వీరంతా పేద వర్గాలకు చెందిన పిల్లలు. అక్కడ నుంచి స్కూలుకు ఆటోలు రావాలంటే రానూబోనూ రోజుకు రూ.80 ఖర్చు చేయాలి. అంతమొత్తం భరాయించలేక పిల్లలు నడకమార్గాన్నే అనుసరిస్తూ ఇబ్బందులు పడుతున్నారు. అదీగాక వానలకు తడుస్తూ, ఎండలకు ఎండుతూ, మోపెడు బరువున్న పుస్తకాల సంచులను భుజాలకు తగిలించుకొని బాధలు పడుతున్నారు. కొద్దిరోజులుగా ఎండలు మండిపోతున్నాయి. ఒక్క పూట బడులు కావటంతో ఉదయం పూట ఎండ బారిన పడకుండా వెళ్లినా మధ్యాహ్నం మండుటెండలో రెండు కిలోమీటర్లు నడిచి వసతి గృహానికి చేరుకోవాల్సి వస్తోంది. ఈ విషయాన్ని పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకుపోయినా సమస్య పరిష్కారం కావటం లేదు. ఈ ఎండలు భారినుండైనా వారిని తప్పించేందుకు అధికారులు ఏదోఒక పరిష్కారాన్ని చూపాలని విద్యార్థినుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

కట్టావారిపాలేన్ని దత్తత తీసుకుంటున్నా

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

కట్టావారిపాలేన్ని దత్తత తీసుకుంటున్నామని మంత్రి అంబటి రాంబాబు ప్రకటించారు. గ్రామంలో మంగళవారం ఎన్నికల ప్రచారం చేపట్టిన ఆయన మాట్లాడుతూ తాము నమ్మిన వ్యక్తి మోసం చేసినా గ్రామస్తులంతా తమ వెంట వచ్చి ఆశీర్వదించారని చెప్పారు. అనంతరం స్థానిక నేతలతో మంత్రి సమావేశమయ్యారు. ఏ అవసరం వచ్చినా ఒక్క ఫోన్ కాల్ చేస్తే పరిష్కరిస్తానని చెప్పారు. 1200 ఓట్లున్న ఈ గ్రామంలో రూ.1.60 కోట్ల అభివృద్ధి పనులు చేశామన్నారు. ఒక్క సచివాలయం పరిధిలో రెండు గ్రామాలుంటే ఆ సచివాలయానికి మంజూరు చేసే రూ.20 లక్షలనూ ఈ ఒక్క గ్రామానికే కేటాయించామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో వైసిపిని గెలిపించాలని కోరారు. తొలుత సత్తెనపల్లి నుండి కట్టావారిపాలెం వరకు ర్యాలీ నిర్వహించారు. గుంటూరు మిర్చి యార్డు చైర్మన్ ఎన్.రాజనారాయణ, వైసిపి మండల కన్వీనర్ ఆర్.పురుషోత్తమరావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

నష్టపరిహారం కోసం మరోసారి బ్యాంకు ముట్టడి

ప్రజాశక్తి - క్రోసూరు

బంగారం కనబడకుండా పోయిన గోల్డ్‌లోన్ ఖాతాదారులందరికీ నష్టపరిహారం వెంటనే చెల్లించాలని మండలంలోని దొడ్లేరు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు ఎదుట బాధిత రైతులు మంగళవారం ఆందోళన చేపట్టారు. బ్యాంకుకు తాళాలేసి బ్యాంకు మేనేజర్‌ను లోపలికి పోనివ్వకుండా ముట్టడించారు. గోల్డ్ లోన్ బాధితుల సంఘం కన్వీనర్ టి.హనుమంతరావు మాట్లాడుతూ బాధితులందరికీ వడ్డీ రాయితీ ఇవ్వాలని, బ్యాంకు వారు గుర్తించిన పేర్లతో పాటు మిగిలిన వారికి కూడా వెంటనే విచారణ చేసి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. విషయం తెలిసిన సిజిజిబి బ్యాంక్ ప్రతినిధి చంద్రశేఖరరావు అక్కడికి చేరుకుని బాధితులతో మాట్లాడారు. బంగారం కోల్పోయామని అర్జీ పెట్టుకున్న ఖాతాదారులు 498 మంది ఉన్నారని, బ్యాంకు ముందుగా గత రికార్డులతో సరిపోయిన 321 మందికి ఖాతాదారులకు నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పారు. మిగిలిన 177 మంది ఖాతాదారుల్లో 62 మంది ఖాతాదారులు పెట్టుకున్న అర్జీకి సరిపోలేదని, సుమారు 100 మంది ఖాతాల వరకు మొదటి సంవత్సరం బంగారం పెట్టిన నేపథ్యంలో వారు కోల్పోయిన బంగారం సరి చూసుకోవడానికి రికార్డు లేనందున మరొకసారి కమిటీతో చర్చించి నష్టపరిహారంపై నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెప్పారు. బాధిత రైతులకు నష్టం కలగకుండా చూస్తామన్నారు. బ్యాంకు మేనేజర్ శివశంకర్ మాట్లాడుతూ మొదటి దశలో నమోదైన 321 మంది రైతులకు పోస్ట్ ఆఫీస్ ద్వారానే రోజుకి 50 పేర్లు చొప్పున నోటీసులు పంపిస్తామని, ఆ నోటీసు తీసుకొని వచ్చి బ్యాంకు వారి నిర్ణయాల మేరకు నష్టపరిహారం చెల్లిస్తామని, ఒకవేళ నోటీసు బోర్డులో పేర్లుండి నోటీసులు అందని పక్షంలో వారం తరువాత మీకు గతంలో బ్యాంకు వారిచ్చిన ఎక్నాలెడ్జ్‌మెంట్ కాగితం తీసుకొని బ్యాంకు వారిని కలవాలని వివరించారు. బంగారం కోల్పోయిన రైతులకు 2023 ఆగస్టు 19 నుండి మార్చి 28 వరకు బాధిత రైతుల ఖాతాలపై వడ్డీ రాయితీ ఇచ్చేందుకుపై స్థాయి అధికారులు హామీ ఇచ్చారని, ఈ ఖాతాదారులకు సంబంధించి వడ్డీ లెక్కలు ఉన్నతాధికారులకు పంపిస్తున్నామని తెలిపారు. దీంతో ఆందోళన ముగిసింది. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎ.ఆంజనేయులు, డి.నటరాజు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు వి.వెంకటేశ్వర్లు, గోల్డ్ బాధిత రైతుల సంఘం కమిటీ సభ్యులు ఎం.రామకృష్ణారెడ్డి, గన్‌సైదా, ఎన్.నాగుషరీఫ్, పి.ఆంజనేయులు, రవుఫ్, ఎ.శ్రీనివాస్‌రెడ్డి, ఝాన్సీ, సునీత, బాజీ, రవి పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న బాధితులు

మోటారు రంగాన్ని నిర్వీర్యం చేసిన మోడీ

ప్రజాశక్తి - తాడేపల్లి, తాడేపల్లి రూరల్

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మోటారు రంగాన్ని నిర్వీర్యం చేసిందని ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు నన్నపనేని శివాజీ విమర్శించారు. మంగళవారం తాడేపల్లి మణిపాల్ ఆసుపత్రి వద్ద ఆటోవర్కర్స్‌తో నిర్వహించిన సమావేశంలో, ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం, కొలనుకొండ, కుంచనపల్లి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులతో కలిసి కొలనుకొండ జాతీయ రహదారి వద్ద ఉన్న సిఐటియు ఆటో యూనియన్ వద్ద ఆయన సమావేశం శివాజి ప్రసంగించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ చలానా పేరుతో పన్నుల భారం మోపారని చెప్పారు. పోలీసు కేసులు అధికమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. రెక్కాడితేగానీ డొక్కాడని పేద ఆటో కార్మికుల నుండి పన్నుల రూపంలో జలగలా పట్టి పీడిస్తున్నారని మండిపడ్డారు. సొంత ఆటో డ్రైవర్లు కిస్తీలు కట్టలేక, చలానాలు చెల్లించలేక, కుటుంబ గడవక ఇబ్బంది పడుతున్న విషయాన్ని వివరించారు. సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు మాట్లాడుతూ ఇండియా వేదిక ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న జొన్నా శివశంకరరావుకు మద్దతు ఇవ్వాలని కోరారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వన అధికారంలోకి వచ్చిన తర్వాత గత పదేళ్ల కాలంలో రోడ్డు, రవాణా రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని అన్నారు. రవాణా రంగం కార్మికులు తమ జీవనోపాధిని రక్షించుకునేందుకు బిజెపి, దానికి మద్దతిస్తున్న మిత్రపక్ష పార్టీలను ఓటు అనే ఆయుధంతో ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. రవాణా రంగాన్ని కాపాడుకునేందుకు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు వామపక్ష లౌకిక శక్తులను గెలిపించాలని ఆయన అన్నారు. బిజెపి, కూటమి పార్టీలైన తెలుగుదేశం జనసేన పార్టీలకు వ్యతిరేకంగా ఇండియా కూటమి బలపరిచిన మంగళగిరి నియోజకవర్గ శాసనసభ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జొన్న శివశంకరరావును గెలిపించాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జొన్న శివశంకరరావు మాట్లాడుతూ ఆటో రిక్షా డ్రైవర్లలో అత్యధికులుగా యజమానులు స్వయంగా ఆటోలు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారని అన్నారు. ఆటో కార్మికులకు సరైన భద్రత లేదని, చిన్నచిన్న కారణాలకే అధికంగా జరిమానాలు విధించడం దుర్మార్గమన్నారు. ప్రస్తుతం రవాణా రంగ అధికారులు, పోలీసుల వేధింపులతో ఆటో డ్రైవర్స్ అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రవాణా రంగ కార్మికులకు పార్కింగ్ స్థలాలు కేటాయించాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులదే కానీ, పార్కింగ్ స్థలాలు కేటాయించడంలో అధికారులు విఫలమయ్యారని ఆయన దుయ్యబట్టారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యవసర వస్తువుల ధరలు తగ్గిస్తానని చెప్పి, పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు విపరీతంగా పెంచిందని సామాన్యు నిపై భారం వేసిందని ఆయన అన్నారు. రానున్న సార్వత్రిక బిజెపి, కూటమి పార్టీలైన తెలుగుదేశం, జనసేన పార్టీలను, నిరంకు వస్తే వైఖరి అవలంబిస్తున్న వైసీపీ పార్టీలను ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు.తాడేపల్లి కార్యక్రమంలో పి.చిన్నారావు, శివశంకర్, ఎం.కృష్ణ, సురేష్, పలువురు ఆటో కార్మికులు పాల్గొన్నారు. తాడేపల్లి రూరల్ కార్యక్రమంలో నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి, బి గోపాలరెడ్డి, కాట్రగడ్డ శివన్నారాయణ, ఆటో డ్రైవర్, వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్కే పున్న, భాష, బొడ్డు శంకర్రావు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జొన్న శివశంకరరావు

తాడికొండ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చిలకా విజయ్‌కుమార్

ప్రజాశక్తి - తుళ్లూరు

తాడికొండ అసెంబ్లీ నియోజకవర్గం (ఎస్సీ రిజర్వుడు) నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా చిలకా విజయ్ కుమార్ పోటీ చేయ నున్నారు. ఆయన అభ్యర్థిత్వాన్ని కాంగ్రెస్ అధిష్టానం ఖరారు చేసింది. తుళ్లూరు మండలం రాయపూడి గ్రామానికి చెందిన చిలకా విజయ్ గత 20 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ క్రియా శీలకంగా పని చేస్తున్నారు. రాజధాని అమరావతి ఉద్యమంలోనూ, స్థానిక సమస్యలపై జరిగిన అనేక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. 2019 ఎన్నికల్లో తాడికొండ నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అయినప్పటికీ పార్టీకి విధేయుడిగా వ్యవహరిస్తూ వచ్చారు.దీంతో ఆయన 2020లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. తిరిగి 2024 లో ఎమ్మెల్యే గా పోటీ చేస్తున్నారు.

కాంగ్రెస్ పట్ల ఆదరణ పెరుగుతోంది..

కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని, అమరావతి నిర్మాణానికి కట్టుబడి ఉండడం, రాష్ట్రానికి ప్రత్యేక హోదా, అధికారం లోకి వస్తే అమలు చేస్తామని చెబుతున్న పథకాలు తదితర అంశాలు కాంగ్రెస్ గెలుపుకు దోహద పడతాయని భావిస్తున్నానని చిలకా విజయ్ కుమార్ చెప్పారు. తనను ఎంపిక చేసిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.

నెహ్రూనికేతన్‌లో విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

ప్రజాశక్తి-తెనాలి :విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసి, శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రోత్సహించేందుకు లెడ్ కాన్ఫిరెన్స్ ఉపయోగపడు తుందని మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ దాసరి అన్నారు. స్తానిక బోస్‌రోడ్డులోని నెహ్రూనికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో మంగళవారం విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. స్టూడెంట్ లెడ్ కాన్ఫిరెన్స్ పేరిట ఏర్పాటు చేసిన ప్రదర్శనలో విద్యార్థులు గణితం, ఆంగ్లం, సైన్స్, సాంఘిక శాస్త్రంలోని పాఠ్యాంశాలను ప్రదర్శనలుగా ఉంచారు. సౌర కుటుంబం, వాతావరణ కాలుష్యం, నీటిని పరిరక్షించుకోవటం, ఆరోగ్య కరమైన ఆహారం, అడవులను కాపాడుకోవటం ఎలా అన్న అంశాలపై విద్యార్థుల ప్రదర్శించిన నమూనాలు ఆకట్టుకున్నాయి. ప్రదర్శనను పర్యవేక్షించిన మురళీకాంత్ దాసరి మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నేడు తెనాలికి రానున్న పవన్ కల్యాణ్

ప్రజాశక్తి-తెనాలి

జనసేన అధినేత పవన్ కల్యాణ్ బుధవారం తెనాలి రానున్నారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమిగా ఏర్పడిన తరువాత ఎన్నికల శంఖారావాన్ని పూరించిన పవన్ కల్యాణ్ తొలిసారిగా తెనాలి రానున్నారు. పొత్తుల్లో భాగంగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో జనసేన దక్కించుకున్న స్థానం తెనాలి ఒక్కటే. ఈ నేపథ్యంలో తెనాలి గెలుపు ఆ పార్టీకి ప్రతిష్టాత్మకమైంది. ఈ నేపథ్యంలో భారీ జన సమీకరణకు కూటమి పార్టీలు నిమగ్నమయ్యాయి. పవన్ సాయంత్రం 4 గంటలకు హెలికాప్టర్‌లో సుల్తానాబాద్‌లో హెలిప్యాడ్‌కు చేరుకుని, అక్కడి నుంచి వారాహి వాహనంలో మార్కెట్ కూడలిలోని సభావేదికకు చేరుకుంటారు. ఆరు గంటలకు బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా సభావేదిక ప్రాంగణాన్ని మనోహర్, పార్టీ నాయకులు పరిశీలించారు మనోహర్ వెంట జిల్లా పార్టీ అధ్యక్షులు జి.వెంకటేశ్వరరావు, హరిదాసు గౌరీశంకర్, జాకీర్ హుస్సేన్ తదితరులున్నారు.

హెలిప్యాడ్ పరిశీలనలో మనోహర్, జనసేన నాయకులు

సెక్టోరల్, రూట్ అధికారులకు శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు

ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులకు ఎన్నికల ప్రక్రియలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలు పరిష్కారం చేసేలా మాస్టర్ ట్రైనర్లు శిక్షణ అందించాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి తెలిపారు. శనివారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఎన్నికల విధులు కేటాయించబడిన రూట్ ఆఫీసర్లు, సెక్టోరల్ అధికారులకు ఈవిఎంల నిర్వహణపై డెమో ఈవిఎంల ద్వారా ఇస్తున్న శిక్షణ కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్, ఆర్ఓ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో వినియోగించే ఈవిఎంలు, వివి ప్యాట్‌ల పని తీరుపై సెక్టోరల్, రూట్ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు సమగ్ర అవగాహన కల్గి ఉండాలన్నారు. ప్రధానంగా ఈవిఎంలు, వివి ప్యాట్లు కమిషనింగ్, పోలింగ్ సమయంలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలు పరిష్కారం చేసేలా మాస్టర్ ట్రైనర్లు శిక్షణ అందించాలన్నారు. ట్రైనర్లు ప్రాక్టికల్‌గా డెమో ఈవియంల ద్వారా వివరించాలన్నారు. ఈవిఎంలపై గత కొన్ని రోజులుగా శిక్షణ అందించినప్పటికీ శిక్షణలో పూర్తి స్థాయిలో ఉండకపోవటంతో రూట్ ఆఫీసర్లు మణికంఠ, సునీతకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. సెక్టోరల్ అధికారులు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను మరొకసారి చెక్ చేసుకోవాలని, ఓటర్ల సంఖ్య, కేంద్రాల్లో మౌలిక వసతులపై ప్రత్యేక దష్టి సారించాలన్నారు. బుధవారం నుండి రోజుకొక సెక్టోరల్ అధికారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తామన్నారు. క్షేత్ర స్థాయిలో ఇంజినీరింగ్ అధికారులు లేదా బిఎల్ఓలు ఎవరు సహకరించక పోయినా రిపోర్ట్ ఇస్తే తక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శిక్షణలో ఏఆర్ఓలు సునీల్, భీమరాజు, సెక్టోరల్ అధి కారి శ్రీధర్, ఎస్.ఈ. శ్యాం సుందర్, ఈ.ఈ. సుంద ర్రామిరెడ్డి, మేనేజర్ ఎస్.ఎన్.ప్రసాద్, సెక్టోరల్, రూట్ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ కీర్తి చేకూరి

సిబ్బందికి అభినందనలు

ప్రజాశక్తి-తాడేపల్లి

మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ ఇంటి పన్ను వసూళ్లలో ప్రతిభ కనబరిచినందుకు కార్పొరేషన్ సిబ్బందికి ఎంటిఎంసి నగరపాలక సంస్థ కమిషనర్ వి.నిర్మల్‌కుమార్ అభినందనలు తెలిపారు. మంగళవారం తాడేపల్లి మున్సిపల్ జోనల్ కార్యాలయంలో సెక్రటరీలు, అడ్మిన్ సెక్రటరీలు, వెల్ఫేర్ సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంటి పన్ను వసూళ్లలో నగరపాలక సంస్థను ఇప్పటి దాకా 73 శాతం పన్నులు వసూలు చేసి అగ్రస్థానంలో నిలిపినందుకు ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళి, నిబంధనలు తప్పని సరిగా పాటించే విధంగా సిబ్బంది చూడాలన్నారు. అతిక్రమణలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. తీవ్ర ఎండల దృష్ట్యా అనారోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే ఆసుపత్రికి వెళ్లి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ ఎం.ప్రకాశరావు, డిప్యూటీ కమిషనర్ బి.శివారెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతి రావు, ఎంటిఎంసి ఆర్ఓలు, ఆర్ఐలు, సూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్

ఎన్నికైన నూతన కార్యవర్గం

నాయిబ్రాహ్మణ పొలిటికల్ జేఏసీ ఆవిర్భావం

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ నాయిబ్రాహ్మణ పొలిటికల్ జేఏసి నూతన కార్యవర్గం ఎన్నికైంది. అధ్యక్షులుగా కందుకూరి వెంకట్, ప్రధాన కార్యదర్శిగా మునగాటి రాజారావు ఇతర రాష్ట్ర కమిటీని బుధవారం స్థానిక బ్రాడీపేట ఎస్‌హెచ్‌ఓ సమావేశ మందిరంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కందుకూరు వెంకట్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 13 లక్షలు పైగా ఉన్న నాయి బ్రాహ్మణులను అన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 170 ప్రకారం లక్ష మంది జనాభాకు ఒక ఎమ్మెల్యేని ఎన్నుకోవాల్సి ఉందన్నారు. ఆ విధంగా ఎన్నికలు జరిపినట్లైతే నాయి బ్రాహ్మణులతో సహా అన్ని వెనుకబడ్డ కులాలకు ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, ఎమ్మెల్సీలుగా, చట్టసభల్లో రాజకీయ ప్రాధాన్యత కలుగుతుందని తెలియజేశారు. నాయి బ్రాహ్మణ పొలిటికల్ జేఏసీ గౌరవ సలహాదారులుగా పివి రమణయ్య, ఉడుముల్లాపురం సుబ్బారాయుడు, సభ్యులుగా భజంత్రీ రమేష్, వల్లూరు కోటేశ్వరరావు, ఆకునూరి సుబ్బారావు, నరవ పైడిరాజును ఎన్నుకున్నారు. త్వరలో రాష్ట్రంలోని మిగతా జిల్లాలలో పర్యటించి పొలిటికల్ జేఏసీని బలోపేతం చేస్తామని అధ్యక్షులు వెంకట్, ప్రధాన కార్యదర్శి రాజారావు తెలియజేశారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

అన్ని రాజకీయ పార్టీలు
బహుజనులకు సీట్లు కేటాయించాలి

ప్రజాశక్తి మంగళగిరి

రాష్ట్ర జనాభాలో 85 శాతంగా ఉన్న బహుజనులకు చట్టసభల్లో దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని సోషల్ డెమొక్రాటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మాదిగాని గురునాథం రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు. మంగళగిరి నగరంలోని ప్రెస్ క్లబ్‌లో మంగళవారం మీడియాతో మాట్లాడారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా బహుజన నాయకులతో కలిసి బహుజన రాజకీయ చైతన్య యాత్ర నిర్వహిస్తున్నమన్నారు. ఎన్నికల నేపథ్యంలో తాత్కాలికంగా తమ ఉద్యమాన్ని నిలిపి వేస్తున్నామని తర్వాత కొనసాగిస్తామని గుర్నాథం తెలిపారు. బహుజనుల పరిరక్షణ సమితి నాయకులు ఈ పూరి ఆదాము మాట్లాడుతూ దళితులంటే అంత చిన్న చూపు, చులకన ఎందుకని నారా చంద్రబాబునాయుడుని ప్రశ్నిస్తూ మంగళగిరి నియోజకవర్గంలో పర్యటించాలంటే ముందుగా దళితులకు క్షమాపణ చెప్పాలని ఆదాం డిమాండ్ చేశారు. ఎంఎసిఎస్ రాష్ట్ర అధ్యక్షులు బేతపూడి సాంబయ్య మాట్లాడుతూ మూడు రాజధానుల కోసం పరిపాలన వికేంద్రీకరణ జరిగి రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, 54 వేల మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టాలని కోరుతూ నాలుగు సంవత్సరాలుగా నిరంతర ఉద్యమం చేపట్టామని సాంబయ్య వెల్లడించారు. మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బొలిమేర శామ్యూల్ మాట్లాడుతూ పార్టీలతో నిమిత్తం లేకుండా బహుజనులందరికి ఆర్థిక, రాజకీయ, అధికారం కావాలని డిమాండ్ చేశారు.

ఉగాది కవి సమ్మేళనానికి ఆళ్లకు ఆహ్వానం

ప్రజాశక్తి-తెనాలి

క్రోధి నామసంవత్సర ఉగాది వేడుకల కవి సమ్మేళనానికి పట్టణానికి చెందిన కవి ఆళ్ళ నాగేశ్వరరావుకు ఆహ్వానం అందింది. నెల్లూరుకు చెందిన తెలుగు ప్రాచీన విశిష్ట అధ్యయన కేంద్రం ఈనెల 5న ఉగాది సందర్భంగా కవి సమ్మేళనం నిర్వహించనున్నారు. ఈ మేరకు నిర్వాహకులు మాడభూషి సంపత్ కుమార్ పంపిన ఆహ్వానాన్ని మంగళవారం అందుకున్నట్లు ఆళ్ళ తెలిపారు. దాదాపు 177 మంది కవులు పాల్గొనే కవి సమ్మేళనంలో పాల్గొనే అవకాశం రావటంపై ఆళ్ళ హర్షం వ్యక్తం చేశారు.

13న 'ఆర్థిక రాజకీయ కేంద్రీకరణలు - పర్యవసనాలు' సదస్సు

ప్రజాశక్తి - పిడుగురాళ్ల : ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) స్వర్ణోత్సవాల్లో భాగంగా ఈనెల 13న గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తామని రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తెలిపారు. పట్టణానికి మంగళవారం వచ్చిన వారు స్థానిక మన్నెం పుల్లారెడ్డి జెడ్‌పి పాఠశాలలో సదస్సు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు, లక్ష్మణరావు మాట్లాడుతూ 'ఆర్థిక, రాజకీయ కేంద్రీకరణలు - పర్యవసనాలు' అంశంపై నిర్వహించే సదస్సుకు ముఖ్యవక్తగా ప్రముఖ ఆర్థిక వేత్త డి.పాపారావు హాజరవుతారని చెప్పారు. సదస్సును జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.విజయసారధి, నాయకులు, ప్రాంతీయ శాఖల బాధ్యులు పాల్గొన్నారు.

టిజెఆర్ సుధాకర్‌బాబు తల్లికి పలువురు నివాళి

ప్రజాశక్తి - నాదెండ్ల

సంతనూతలపాడు ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకర్‌బాబు తల్లి తలతోటి అన్నమ్మ మృతి చెందిన నేపథ్యంలో ఆమె భౌతికకాయాన్ని మండలంలోని తూబాడులో పలువురు మంగళవారం సందర్శించి నివాళులర్పించారు. వీరిలో మంత్రి విడదల రజిని, వైసిపి చిలకలూరిపేట అభ్యర్థి కావటి మనోహర్ నాయుడు, గుంటూరు కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ డైమండ్‌బాబు, విడదల గోపి, జెడ్‌పిటిసి కె.మస్తాన్‌రావు, ఎంపిపి టి.రాణి,రత్తయ్య, వైసిపి మండల అధ్యక్షులు ఎం.కోటిరెడ్డి, నాయకులు బి.చిన్న, సిరాజ్, ఎస్.కోటిరెడ్డి, ఎం.భాస్కర్‌రెడ్డి, పి.దయాసాగర్, పి.వెంకటేశ్వర్లు, పి.వెంకట్, విక్రమ్ రాజు, కె.శామ్యూల్, ఎ.శ్యాంపాల్, సిహెచ్.అంకిరెడ్డి ఉన్నారు.

రెంటచింతలలో 41 డిగ్రీల ఉష్ణోగ్రత

ప్రజాశక్తి - రెంటచింతల

రెండు తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక ఉష్ణోగ్రత నమోదుకు పేరుగాంచిన రెంటచింతలలో మంగళవారం సూర్యుడు భగభగలాడాడు. 41 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఉదయం 9 గంటల నుండి తన ప్రతాపం చూపించడంతో ప్రధాన వీధులు నిర్మానుష్యంగా మారాయి. రెండు మూడ్రోజులుగా ఎండలు పెరగడంతో రైతు కూలీలు వివిధ వర్గాల శ్రామికులు అల్లాడిపోతున్నారు. ఈ ఏడాది మార్చి నెల ఆరంభం నుండి ఇదే అత్యధిక ఉష్ణోగ్రతగా జంగమేశ్వరపురం వాతావరణ కేంద్రం అధికారులు తెలుపుతున్నారు. 2002 మేలో ఇక్కడ 50 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది.

ముమ్మరంగా వాహనాలు తనిఖీ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఎన్నికల నేపథ్యంలో మండలంలోని నందిగామ అడ్డరోడ్డు వద్ద పోలీస్ చెక్‌పోస్ట్ ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు చేపడుతున్నారు. వచ్చి పోయే వాహనాలను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎక్కడ నుండి ఎక్కడికి వెళుతున్నారు తదితర వివరాలు నమోదు చేస్తున్నారు. కార్లు, ఆర్టీసీ బస్సులు, ఆటోలు, ఇతర వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు.

జవహర్ నవోదయకు జంగాలపల్లి విద్యార్థిని

ప్రజాశక్తి - నాదెండ్ల

నవోదయ విద్యాలయం ప్రవేశ పరీక్షల్లో మండలంలోని జంగాలపల్లికి చెందిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (ఎన్) విద్యార్థిని చంద్రా పల్లవి సీటు సాధించారు. పల్లవిని హెచ్‌ఎం వడిశా అనిల్ కుమార్ అభినందించారు.

వీడియో నిఘాలోనే వాహన తనిఖీలు : జెసి

ప్రజాశక్తి - మాచర్ల

వాహనాలను వీడియో నిఘాలలోనే తనిఖీలు చేయాలని బోర్డర్ చెక్‌పోస్టు సిబ్బందిని మాచర్ల అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి, పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాదు ఆదేశించారు. విజయపురిసౌత్ వద్ద బోర్డర్ చెక్‌పోస్టును జెసి మంగళవారం తనిఖీ చేశారు. సీజ్ చేసిన అంశాలను ఇఎస్ఎంఎస్ పోర్టల్‌లో నివేదించాలన్నారు. ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలను అధికారులకు తెలియజేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి తాగునీటి వసతి, విద్యుత్, టెంట్ సౌకర్యం, ప్రత్యేక మరుగుదొడ్లు, వీల్ చైర్ సౌకర్యం తదితర అంశాలను పరిశీలించారు. ఓటర్లందరు తమ విలువైన ఓటును వినియోగించుకున్నప్పుడు బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థ ఏర్పడుతుందన్నారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కుని వినియోగించుకునేందుకు చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం మాచర్ల తహశీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో ఎన్నికల ప్రక్రియ తదితర గురించి సమావేశమయ్యారు. తహశీల్దార్ మంజునాథ్‌రెడ్డి, ఆర్ఐ శ్రీనివాసరావు, విఆర్ఒ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఓటరు చైతన్యం కోసం ప్రచారం

ప్రతి ఒక్కరు ఓటు హక్కుని వినియోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్, ఎఆర్ఓ డిఒవెంకటదాసు సూచించారు. ఓటర్లను చైతన్యం చేసేందుకు రూపొందించిన ప్రత్యేక రథంతో పట్టణంలోని పలు వార్డుల్లో మంగళవారం ప్రచారం చేశారు. కమిషనర్ మాట్లాడుతూ మెరుగైన సమాజాన్ని నిర్మించుకునేందుకు ఓటర్లు చైతన్యం కావాల్సి ఉందన్నారు. మేధావులు, విద్యావంతులు ఓటు హక్కుపై ఇతరులను చైతన్యం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఓటు హక్కు వినియోగం ఎంత అవసరమో ప్రతి ఒక్కరు గ్రహించాలన్నారు.

నీటిని జాగ్రత్తగా వాడుకోవాలి

వేసవి నేపథ్యంలో తాగునీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని కమిషనర్ సూచించారు. పట్టణంలో పలు ప్రాంతాల్లో బోర్ల పనితీరును పరిశీలించారు. కుడికాల్వ వద్ద నుండి క్వారీకి జరుగుతున్న పంపింగ్‌ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. నీటి సరఫరాలో సమస్యలు లేకుండా తాము కూడ తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు వివరించారు.

ఖజానాను ఖాళీ చేసి ప్రతిపక్షాలపై నిందలు : పుల్లారావు

టిడిపిలో చేరిన వారిని ఆహ్వానిస్తున్న పుల్లారావు

ప్రకాశక్తి - చిలకలూరిపేట

అడ్డగోలు అవినీతి, అసమర్థ విధానాలతో ఖజానా సాంతం ఖాళీ చేసిందే కాక ఇప్పుడు పింఛన్ డబ్బుల్ని కూడా దారిమళ్లించిన జగన్ ఆ నిందల్ని విపక్షాలపై వేస్తున్నారని చిలకలూరిపేట కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పత్తిపాటి పుల్లారావు అన్నారు. మంగళవారం నాయీబ్రాహ్మణ సామాజిక తరగతికి చెందిన పలు కుటుంబాలు పలకలూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వైసిపిని వీడి టిడిపిలో చేరాయి. స్థానిక పండరీపురంలోని తన నివాసంలో వీరికి ఆహ్వానం పలికిన పుల్లారావు అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ లెక్కాపత్రం లేని అవినీతి, సొంత కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపుల కోసం ఖజానాను ఊడ్చేసిన జగన్ ప్రభుత్వం ఇప్పుడు పింఛన్లు పంపిణీ చేయలేక చేతులు ఎత్తేశారన్నారు. ఆ నిజం అంగీకరించకుండా తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. లక్షన్నరకుపైగా ఉన్న సచివాలయ సిబ్బందితో పింఛన్లు ఎందుకు పంపిణీ చేయించడం లేదో సీఎస్, సెర్ఫ్ సీఈవో, సీఎం జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పింఛన్లే కాక ఇటీవల బటన్ నొక్కిన ఏ పథకానికీ ఇంత వరకు డబ్బులు వేయలేదని చెప్పారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత కూడా తనకు నచ్చిన కాంట్రాక్టర్లకు డబ్బులు విడుదల చేసిన జగన్ ప్రజలకు ఇవ్వాల్సిన పథకాలు ఎందుకు ఆపేశారని ప్రశ్నించారు. రాష్ట్రానికి కనీసం రాజధాని కూడా లేకుండా చేసిన వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపించాల్సిందేనన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారెంటీలతో నిరుపేద కుటుంబాలు సంతోషంగా బతుకుతాయని చెప్పారు.

చందవరంలో ప్రచారం

ప్రజాశక్తి - నాదెండ్ల

జగన్ పాలనలో బడుగులు, పేదలే బలైపోయారని పుల్లారావు ఆరోపించారు. మండలంలోని చందవరంలో బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. పుల్లారావు మాట్లాడుతూ నమ్మినోళ్లను నట్టేట ముంచడమే పనిగా పెట్టుకున్న జగన్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను దారుణంగా మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల పేరు చెప్పి ఈ ఐదేళ్లలో రూ.లక్ష కోట్లు దోచుకున్నారని విమర్శించారు. తన ఆదాయం కోసం నాసిరకం మద్యాన్ని అమ్మి ఆడబిడ్డల తాళిబొట్లు తెంచేసిన దుర్మార్గుడు జగన్‌రెడ్డి అని, రూ.60 ఉన్న క్వార్టర్ బాటిల్ ఇప్పుడు రూ.200 చేశారని దుయ్యబట్టారు. అడ్డగోలుగా పెంచేసిన నిత్యావసరాల ధరల దెబ్బకు పేదవాడు కడుపునిండా తినే పరిస్థితి కూడా లేకుండా పోయిందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, రాజధాని నిర్మాణం జరగాలన్నా అరాజకపాలన పోవాలని, వచ్చే ఎన్నికల్లో వైసిపిని ఓడించి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

నెహ్రూనగర్‌లో పిఆర్‌కె ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - మాచర్ల

స్థానిక నెహ్రూ నగర్‌లో వైసిపి మాచర్ల అసెంబ్లీ అభ్యర్థి పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి మంగళవారం సాయంత్రం ఇంటింటి ప్రచారం చేపట్టారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి, సంక్షేమం వేగవంతంగా జరిగి వాటి ఫలితాలు ప్రజలకు చేరువైనట్లు చెప్పారు.

మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డాక్టరు యరమల రామచంద్రారెడ్డిని ఆ పార్టీ ప్రకటించింది. ఈ సందర్భంగా డాక్టరు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ మిత్రపక్షాలను కలుపుకొని తాను నియోజకవర్గంలో ప్రచారం చేపడతానని అన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే పదేళ్లపాటు రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తుందన్నారు. తద్వారా పరిశ్రమలు పెరిగి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. రైతు రుణమాఫీ రూ.2 లక్షల వరకు చేసి, రైతు పెట్టుబడి మీద 50 శాతం లాభంతో మద్దతు ధర అందిస్తామన్నారు. ఈ సందర్భంగా డాక్టరు రామచంద్రారెడ్డికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

చిలకలూరిపేట అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా ఎం.రాధాకృష్ణ

ప్రజాశక్తి - చిలకలూరిపేట

చిలకలూరిపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఇండియా బ్లాక్ తరుపున కాంగ్రెస్ అభ్యర్థిగా ఎం.రాధాకృష్ణ పోటీ చేయనున్నారు. ఈ మేరకు అభ్యర్థిత్వాన్ని కాంగ్రెస్ పార్టీ మంగళవారం ఖరారు చేసింది. మండల కేంద్రమైన యడ్లపాడుకు చెందిన రాధాకృష్ణ 25 ఏళ్లుగా కాంగ్రెస్‌లో క్రియాశీలకంగా పని చేస్తున్నారు. ప్రస్తుతం ఆ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా, చిలకలూరిపేట ఇన్‌ఛార్జిగానూ ఉన్నారు. స్థానికంగా వైసిపి, బిజెపిలకు వ్యతిరేకంగా జరిగే పోరాటాల్లో భాగంగా రాజకీయ అఖిల పక్ష కన్వీనర్‌గానూ వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చే పలు ఆందోళనలు చేయడంతోపాటు వామపక్ష, ప్రజా సంఘాల ఉద్యమాల్లోనూ ఆయన చురుగ్గా పాల్గొంటున్నారు. 2019 ఎన్నికల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన రాధాకృష్ణ మరోసారి బరిలో దిగనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని, అమరావతి నిర్మాణానికి కట్టుబడి ఉండడం, రాష్ట్రానికి ప్రత్యేక హోదా, ఇతర పథకాల హామీలు కాంగ్రెస్‌కు సానుకూలంగా ఉన్నాయన్నారు. తన ఎంపిక పట్ల కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ఉపాధ్యక్షులు రాహుల్ గాంధి, యుపిఎ చైర్‌పర్సన్ సోనియా గాంధి, రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

రేషన్ డీలర్లు,ఎమ్‌డియు వాహనదారులు

ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే కఠిన చర్యలు

ప్రజాశక్తి మంగళగిరి

గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ జి రాజకుమారి మంగళవారం మంగళగిరి పట్టణంలో ఎండియు వాహనాలను తనిఖీ చేసి ప్రజా పంపిణి వ్యవస్థ ద్వారా పంపిణీ సరుకులను పరిశీలించారు. ఈ సందర్భంగా రాజకుమారి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో రేషన్ డీలర్లు, ఎండియు పాల్గొనకూడదని అన్నారు. పాల్గొంటే ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అనుసరించి వాహనాలపై ఎలాంటి రాజకీయ నేతల ఫొటోలు ఉండకూడదని, వాహనాల వాలంటీర్లు ఉండ కూడదని అన్నారు. వేసవికాలం తీవ్రమైన ఎండలు ఉన్నం దున, ఉదయాన్నే త్వరగా పంపిణి ప్రారంభించి, త్వరగా ముగించి, మరల సాయంత్రం చల్లబడిన తర్వాత ఎక్కువ సమయం పంపిణి చేసే లాగా చూసుకోమని ఆదేశించారు. తనిఖీలలో జిల్లా పౌరసరఫరాల అధికారి కోమలి పద్మ, ఉప తహసీల్దార్ దుర్గరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదాపై రాహుల్ గాంధీ తొలి సంతకం

కాంగ్రెస్ గ్యారెంటీలపై తాడేపల్లిలో ప్రచారం

ప్రజాశక్తి-తాడేపల్లి

రాబోయే ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పొందుపరిచిన ఎనిమిది గ్యారంటీ పథకాలపై మంగళవారం తాడేపల్లి పట్టణంలో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదాపై తొలి సంతకం పెడతామని రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తాడేపల్లి నియోజకవర్గ అధ్యక్షులు ఎస్‌కె ఖలీల్, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు దర్శనపు సామ్యేలు చెప్పారు. ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలంతో పాటు ఐదు లక్షల రూపాయలతో ఇంటి నిర్మాణం చేపట్టే పథకం అమలు చేస్తామని తెలిపారు. కెజి నుంచి పిజి వరకు ఉచిత విద్య, వృద్ధులు, వితంతువులకు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేలు పింఛను అందజేస్తామని చెప్పారు. ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ.400 వేతనం ఇస్తామని చెప్పారు. కేంద్రం ద్వారా 30 లక్షల ఉద్యోగాలు, రాష్ట్రం ద్వారా రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీనిచ్చారు. పంటలకు మద్దతు ధర కల్పించి రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచి ఎనిమిది గ్యారంటీలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో జిల్లా కాపు సాధికార చైర్మన్ ఆర్.హనుమంతరావు, నాయకులు భాస్కంరావు, జి.బంగారావు, దుర్గారావు, వి.శ్రీనివాసరావు పాల్గొ న్నారు.

మతోన్మాద బిజెపిని భూస్థాపితం చేయాలి : సిపిఐ

ప్రజాశక్తి మంగళగిరి

దేశాన్ని, రాష్ట్రాన్ని అభివృద్ధి లేకుండా చేస్తూ మతోన్మాద బిజెపిని, బిజెపికి తొత్తులుగా వ్యవహరిస్తున్న టిడిపి, జనసేన, దత్తపుత్రుడు జగన్మోహన్ రెడ్డిని రాబోయే ఎన్నికలలో ప్రజలు భూస్థాపితం చేయాలని జంగాల పిలుపునిచ్చారు. మంగళగిరి సిపిఐ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఏరియా కమిటీ సమావేశం మంగళవారం సాయంత్రం మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు అధ్యక్షతన జరిగింది. జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మతోన్మాదం వాదులు దౌర్జన్యాలు పెట్రేగి పోయాయని, అలాగే అదాని, అంబానీ, ఆస్తులు అమాంతం పెరిగిపోయాయని, నరేంద్ర మోడీ నియంతత్వ ధోరణి వల్ల దేశం ఆర్థికంగా వెనుకబడిపోయిందని విమర్శించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించుకోవడానికి కమ్యూనిస్టు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందం బ్రహ్మేశ్వర రావు, నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, నాయకులు చిన్ని సత్యనారాయణ పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థి శ్రావణ్‌కుమార్ ప్రచారం

ప్రజాశక్తి - తుళ్లూరు

రానున్న ఎన్నికల్లో కూటమికి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, వైసిపి పాలనకు చరమగీతం పాడటం ఖాయమని కూటమి అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. మండలం లోని రాయపూడిలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసిపి నాయకులు రాష్ట్ర సంపదను దోచుకోవడం, దాచుకోవడం తప్ప రాష్ట్ర బాగోగులు గురించి పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. జగన్ మోహన్ రెడ్డిని నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. కూటమి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ధనేకుల సుబ్బారావు,దామినేని శ్రీనివాసరావు, మైనేని గిరిజ, చిలకా బసవయ్య, మూల్పూరి శ్రీనివాసరావు, చేకుర్తి రవి, జె ఏడుకొండలు పాల్గొన్నారు.

ఏజెంట్లుగా వాలంటీర్లను నియమించకూడదు

ప్రజాశక్తి-గుంటూరు

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సార్వత్రిక ఎన్నికల్లో వాలంటీర్లను పోలింగ్ ఏజెంట్లుగా నియమించడానికి వీలులేదని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి (ఆర్‌ఓ) కీర్తి చేకూరి స్పష్టం చేశారు. మంగళవారం కమిషనర్ చాంబర్‌లో కేంద్ర ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో, పశ్చిమ నియోజకవర్గ ఆర్‌ఓ, అదనపు కమిషనర్ కె.రాజ్యలక్ష్మీతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల సరళిలో పోలింగ్ ఏజెంట్లుగా వాలంటీర్లు ఉండడానికి వీలులేదని తెలిపారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు తమ ప్రచార ర్యాలీలు, ఇంటింటి ప్రచారాలు చేపట్టడానికి రిటర్నింగ్ అధికారి నుండి తగిన అనుమతులు పొందాలని, అందుకోసం జిఎంసి ప్రధాన కార్యాలయంలో తూర్పు, పశ్చిమ నియోజకవర్గాలకు వేర్వేరుగా సింగిల్‌విండో కౌంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. సభలు, సమావేశాలు, ర్యాలీలు, లౌడ్‌స్పీకర్ల వినియోగం, బోర్డులు, బ్యానర్లు, తాత్కాలిక పార్టీ కార్యాలయాల ప్రారంభం తదితర అంశాలకు సంబంధించి రిటర్నింగ్ అధికారి నుండి అనుమతి పొందాలన్నారు. నగరంలోని ప్రైవేట్ హోర్డింగులు, బోర్డులను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా సమాన ప్రాతిపదికగా కేటాయించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సిటీ ప్లానర్‌ను ఆదేశించారు. నగరంలోని పెద్ద హోర్డింగ్స్ స్ట్రక్చరల్ స్టేబులిటి సర్టిఫికెట్ తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. సమావేశంలో సిటి ప్లానర్ ప్రదీప్‌కుమార్, మేనేజర్ ప్రసాద్, సూపరిండెంట్ పద్మ, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇస్తే రుణం తీర్చుకుంటా : పెమ్మసాని

ప్రజాశక్తి - చేబ్రోలు

ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధ చేసి ప్రజలరుణం తీర్చుకుంటామని గుంటూరు ఎంపి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, పొన్నూరు అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర తెలిపారు. మంగళవారం నారాకో డూరులో నిర్వహించిన బహిరంగ సభలో వారు పాల్గొన్నారు. ముందుగా ధూళిపాళ్ల నరేంద్రతో కలిసి డాక్టర్ పెమ్మసాని ప్రచారం చేశారు. అనంతరం సభలో పెమ్మసాని మాట్లాడుతు ప్రభుత్వ వ్యవస్థల్లో అత్యంత తక్కువ వేతనాలు అందుకుంటున్న అంగన్వాడీల కంటే తక్కువగా వాలంటీర్లకు ఈ జగన్ రూ .5 వేల జీతం ఇస్తున్నారన్నారు. మూడు దశల్లో మద్య నిషేధం పై జగన్ అప్పట్లో హామీ ఇచ్చి, మూడుసార్లు మద్యం రేట్లు పెంచుకుంటూ పోయారన్నారు. కాలువలకు నీళ్ల నింపాలన్న ప్రణాళిక కూడా తెలియని ఈ ప్రభుత్వానికి ప్రజలను ఓటు అడిగే హక్కు ఉందాని ప్రశ్నించారు. చంద్రబాబు హయాంలో రైతులకు ఎన్నో ప్రోత్సాహకాలు అందజేసింది. అందరికి టిడిపి జనసేన బిజెపి కూటమి కలిసి ఉమ్మడి మేనిఫెస్టోను ప్రకటించింది రైతులు గమనించాలని విజ్ఞప్తి చేస్తున్నాము అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఉగ్గిరాల సీతారామయ్య, టిడిపి మంచాల గ్రామ పార్టీ అధ్యక్షుడు గూడ పాటి శ్రీనివాస రావు, జనసేన పార్టీ చేబ్రోలు మండలం అధ్యక్షుడు చందు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ఓ పక్క అవమానం.. మరోపక్క విగ్రహాలు

ప్రజాశక్తి-తాడేపల్లి : ఓ పక్క అంబేద్కర్‌ను అవమానించి మరోపక్క ఆయన విగ్రహాలను పెడితే ప్రయోజనం ఏముందని మంగళగిరి టిడిపి అభ్యర్థి నారా లోకేష్ రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఉండవల్లి రచ్చబండ కార్యక్ర మంలో మంగళవారం ఆయన పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వంలో అంబేద్కర్ విదేశీ విద్య పేరును తన స్వార్థం కోసం జగనన్న విదేశీ విద్య పథకంగా మార్చేశారని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తిరిగి అంబేద్కర్ విదేశీ విద్య పథకాన్ని ప్రవేశపెడతామని చెప్పారు. మంగళగిరి ప్రాంతానికి పరిశ్రమలు తీసుకొచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీనిచ్చారు. రాజధాని పనులు కొనసాగిస్తామన్నారు. ఈ సందర్భంగా ఉండవల్లి దళితవాడలో డ్రైన్లు, ఇళ్ల పట్టాలు, రోడ్లు, తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరారు.

ప్రజాశక్తి మంగళగిరి : భవన నిర్మాణ రంగ కార్మికుల కొరకు ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డు నిధులు రూ.2500 కోట్లను జగన్మోహన్ రెడ్డి దారి మళ్ళించారని టిడిపి

జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎన్డీఏ మంగళగిరి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి నారా లోకేష్ ఆరోపించారు. మంగళవారం మంగళగిరి పాత బస్టాండ్ సెంటర్ లో ఉన్న భవన నిర్మాణ రంగ కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మెరుగైన ఇసుక విధానాన్ని తీసుకు వస్తామని చెప్పారు. అనంతరం జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లపల్లి శ్రీనివాసరావు నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ చేనేతకు పూర్వ వైభవం తీసుకువస్తామని తెలిపారు.

ఎరుకలతో ఎమ్మెల్యే ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి తెనాలి : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ మంగళవారం ఎరుకల సామాజిక వర్గంతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. స్థానిక రామలింగేశ్వరపేట దేవి చౌక్ లోని ఏ 1 కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన సమావేశంలో తొలుత ఆయన ఆ సంఘీయుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చామని చెప్పారు. పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు మంద పాటి శేషగిరిరావు, వి మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరిస్తాం

ఆత్మీయ సమావేశంలో ధూళిపాళ్ల

ప్రజాశక్తి పొన్నూరు రూరల్

పొన్నూరు మండలంలోని బ్రహ్మణ కోడూరు, వెల్లలూరు, పచ్చలతాటిపర్రు గ్రామాలలో కూటమి పార్టీల ఆత్మీయ సమావేశం జరిగింది. పొన్నూరు నియోజక ఉమ్మడి అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, పొన్నూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త వడ్రాణం మార్కండేయ బాబు పర్యటించి మాట్లాడారు. స్థానిక గ్రామ ప్రజలు మాట్లాడుతూ రైతులకు కావల్సిన మౌలిక సదుపాయాలు అందించాలని, అనివార్య కారణాలు చూపుతూ వైసిపి ప్రభుత్వం తొలగించిన ఫెన్షన్లను, తిరిగి ఇప్పించాలని కోరారు. ధూళిపాళ్ళ స్పందిస్తూ మా దష్టికి వచ్చిన మీ సమస్యలను తప్పనిసరిగా పరిష్కరిస్తామని హామి ఇచ్చారు.

19 వార్డులో వైసిపి అభ్యర్థి లావణ్య ప్రచారం

ప్రజాశక్తి మంగళగిరి : మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి వైఎస్‌ఆర్‌సిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మురుగుడు లావణ్య మంగళవారం పట్నంలోని 19వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల, వైఎస్‌ఆర్‌సిపి నాయకులు మునగాల మల్లేశ్వరరావు, చల్లపల్లి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిబాటలో పొన్నూరు

వైసిపి అభ్యర్థి అంబటి మురళీకృష్ణ

ప్రజాశక్తి పొన్నూరు రూరల్

వైసిపి అభ్యర్థి అంబటి మురళీకృష్ణ పట్టణంలోని 13,14,15 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రానున్న ఎన్నికల్లో వైసిపి పార్లమెంట్ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య, పొన్నూరు వైసిపి అసెంబ్లీ గా తనకు ఓట్లు వేసి విజయం చేకూర్చి పెట్టాలని అభ్యర్థించారు. నియోజకవర్గ అభివృద్ధితోపాటు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ప్రచారంలో వార్డు ప్రజలు, వైసిపి కార్యకర్తలు, అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

నేటి నుండి మహనీయుల జయంతి ఉత్సవాలు

ప్రజాశక్తి - మంగళగిరి

నేటి నుండి 14వ తేదీ వరకు మహనీయులు జయంతి ఉత్సవాలు నిర్వహిస్తామని దళిత నాయకులు తెలిపారు. మంగళగిరిలో ఎస్సీ,ఎస్టీ రైట్స్ అండ్ యాక్ట్ రాష్ట్ర కార్యాలయంలో పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 5న బాబు జగ్జీవన్‌రామ్, 11న జ్యోతిబాపూలే, 14న బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నేటి నుండి 14 వ తారీకు వరకు ఘనంగా వివిధ సేవా కార్యక్రమాలతో, మహనీయుల యొక్క జీవిత చరిత్రల అవగాహన సదస్సులు, వర్క్ షాప్‌లు, జయంతోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు కంచర్ల కాశయ్య, కె రామారావు, సీనియర్ దళిత నాయకులు పుల్లగూర బాల, సంసోను, బీసీ నాయకులు వెనిగళ్ళ రాజారావు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆర్మీ ట్రస్ట్ సభ్యులు భూసి గోవిందరాజు, ఉత్సవాల కమిటీ సభ్యులు గంజి వెంకయ్య, అశోకు, పాస్టర్ ఉప్పు స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ తదితరులు

సిపిఐ నాయకులు సాంబశివరావు కన్నుమూత

ప్రజాశక్తి మంగళగిరి

పాత మంగళగిరి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు మర్రి సాంబశివరావు(77) సోమవారం రాత్రి మృతి చెందారు. సాంబ శివరావుకు భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు సాంబశివరావు భౌతిక కాయం పై వివిధ పార్టీలకు చెందిన నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, సిపిఎం సీనియర్ నాయకులు జవి రాఘవులు, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చంగయ్య, నాయకులు పి బాలకృష్ణ, వై కమలాకర్, సిపిఐ నాయకులు చిన్ని తిరుపతయ్య, కంచర్ల కాశయ్య, టిడిపి నాయకులు నందం అబద్దయ్య, జి ధనంజయరావు తదితరులు నివాళులర్పించారు.

రైటర్ శ్రీరామకృష్ణకు 'మా ఏపీ' నివాళి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

మీడియాతో మాట్లాడుతున్న దిలీప్ రాజా

బొంబాయి, జీన్స్, ఒకే ఒక్కడు, జెంటిల్మెన్, అపరిచితుడు, చంద్రముఖి లాంటి సూపర్ హిట్ సినిమాలుకు మాటల రచయితగా పని చేసిన శ్రీరామకృష్ణ సోమవారం రాత్రి చెన్నైలోని అపోలో ఆసుపత్రిలో మరణించారని 'మాఎపి' వ్యవస్థాపకులు, సినీ దర్శకులు దిలీప్ రాజా సంతాపం తెలిపారు. పెదరావూరులో మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ 24 విభాగాలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెనాలిలో జన్మించిన శ్రీరామకృష్ణ స్టార్ డైరెక్టర్లు శంకర్, మణిరత్నం సినిమాల్లో అనువాద రచయితగా పనిచేశారని, తెలుగు, తమిళం భాషల్లో పట్టు సంపాదించి, ఆయన మాటలు రాసిన అనువాద చిత్రాల్లో రజనీకాంత్, కమల్ హాసన్, విక్రమ్, ఐశ్వర్యారాయ్ లాంటి ప్రముఖులు నటించారని తెలిపారు. డబ్బింగ్ సినిమాలను తెలుగులోకి అనువదించడమే కాకుండా బాల మురళి ఎం.ఎ, సమాజంలో స్త్రీ చిత్రాలకు దర్శకత్వం వహించారని అన్నారు. 300 కు పై చిత్రాలకు డబ్బింగ్ రైటర్ గా పనిచేసిన శివరామకృష్ణ మృతిపలు బాషల ప్రేక్షకులకు తీరని లోటని దిలీప్ రాజా తెలిపారు. కార్యక్రమంలో నటుడు మిలిటరీ ప్రసాద్, అమీర్ చౌదరి, సహాయ దర్శకుడు వెంకి రావణ్ పాల్గొన్నారు.

వసంతరావుకు నేషనల్ ఎక్స్‌లెన్స్ అవార్డు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో విద్యా విభాగంలో అధ్యాపకునిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఎం. వసంతరావుకు అహ్మదాబాద్‌కు చెందిన గ్లోబల్ మేనేజ్మెంట్ కౌన్సిల్ ఆదర్శ విద్యా సరస్వతి రాష్ట్రీయ పురస్కారం పేరుతో నేషనల్ ఎక్స్ లెన్స్ అవార్డు 2024ను ప్రదానం చేసింది. బోధన, పరిశోధన రంగాలలో తనదైన ప్రతిభను కనబరుస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జర్నల్స్ పరిశోధన పత్రాలు ప్రదర్శించినందుకుగాను ఈ సంస్థ అవార్డును ప్రకటించింది. ఈ మేరకు అవార్డు షీల్డ్, బంగారు పతకాన్ని డాక్టర్ వసంతరావుకు అందించారు. ఈ క్రమంలో గ్లోబల్ మేనేజ్మెంట్ కౌన్సిల్ గవర్నింగ్ బాడీ వసంతరావు విద్యాపరంగా, పరిశోధన పరంగా సాధిస్తున్న అభివృద్ధికి లైఫ్ టైం ఎచీవ్ మేంట్ అవార్డు 2024 కూడా ప్రకటించింది. ఈ సందర్భంగా డాక్టర్ ఎం. వసంతరావును విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ సత్కరించారు. వసంతరావు చేస్తున్న పరిశోధనలు యువ తరం అధ్యాపకులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రతి అధ్యాపకుడు బోధనా, పరిశోధన పట్ల ఆసక్తి చూపాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రిజిస్ట్రా ర్ ఆచార్య బి.కరుణ, దూరవిద్య కేంద్రం డైరెక్టర్, నూట అధ్యక్షుడు డాక్టర్ బట్టు నాగరాజు, సిడిసి డిన్ ప్రొఫెసర్ కే. మధుబాబు, నాక్ డైరెక్టర్ ప్రొఫెసర్ సంధ్య కోల్, విద్యా విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ పి. బ్రహ్మాజీరావు, బిఈడి కళాశాలల అసోసియేషన్ అధ్యక్షుడు గుండారెడ్డి, విభాగం అధ్యాపకులు డాక్టర్ టి .సందీప్, డాక్టర్ రామిరెడ్డి, సిబ్బంది అనిత, వీరబాబు వసంతరావును అభినందించారు.

వర్సిటీలో ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో మంగళవారం ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వర్సిటీ ప్రాంగణంలోని ఇంజనీరింగ్, ఆర్కిటెక్చర్, సైన్స్, ఆర్ట్స్, క్రీడ, ఫార్మసీ కళాశాలల ప్రాంగణాల వద్ద , ప్రధాన రహదారుల్లో ప్లాస్టిక్‌ను నిర్మూలించారు. వాలంటీర్లను ఉద్దేశించి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు సమాజం పట్ల అవగాహన ఉండాలన్నారు. ప్లాస్టిక్ మానవ జీవితంలో నిత్యవసరంగా మారడమే కాక క్యాన్సర్ వంటి అనేక వ్యాధులకు కారకంగా రూపాంతరం చెందుతుందన్నారు. ప్రకృతిలో మానవ మనుగడకు ప్లాస్టిక్ నిర్మూలన చాలా అవసరమని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాన్ని ప్లాస్టిక్ రహిత విశ్వవిద్యాలయంగా మార్చాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ రవి శంకర్ రెడ్డి నిర్వహించారు. హిందూ ఫార్మసీ కళాశాల ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సీతారామయ్య, డాక్టర్ రాజేష్, నిర్మల ఫార్మసీ కళాశాల ప్రోగ్రాం అధికారి డాక్టర్ నరేష్, సిమ్స్ ఫార్మసీ కళాశాల ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ వినోద్ కుమార్, వర్సిటీ కళాశాలల ప్రోగ్రాం అధికారులు ఆచార్య కేవీ. నిరూపమ, డాక్టర్ సిహెచ్ రవికుమార్, డాక్టర్ సిహెచ్ పుణ్య శేకర్, డాక్టర్ యుగంధర్, ఉమాశంకర్, డాక్టర్ సూర్యనారాయణ, డాక్టర్ సుధీర్ కుమార్, వర్సిటీ ఇంజనీర్ కుమార్ రాజా, అప్పారావు, 700 మంది వరకు వాలంటీర్లు పాల్గొన్నారు.

బంగారు పథకాలు సాధించిన జిల్లా పవర్ లిఫ్టర్లతో అసోసియేషన్ సభ్యులు

రాష్ట్ర స్థాయి పోటీల్లో బంగారు పతకాలు

ప్రజాశక్తి - మంగళగిరి

జగ్గయ్యపేటలో స్టేట్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 17, అండర్ 19 పవర్ లిఫ్టింగ్ పోటీలు మార్చి 30, 31 తేదీల్లో నిర్వహించారు. ఈ పోటీల్లో గుంటూరు జిల్లా పవర్ లిఫ్టర్లు పాల్గొని పతకాలు సాధించినట్లుగా జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కె విజయభాస్కరరావు, ప్రధాన కార్యదర్శి షేక్ సంధాని మంగళవారం ఒక ప్రకటన తెలిపారు. మంగళగిరి శ్రీ విష్ణు జూనియర్ కళాశాల విద్యార్థులు అండర్17 విభాగంలో పి అంజలి, అండర్ 19 విభాగంలో పి శ్రావణి, బాలుర విభాగంలో జి కుమార్ బంగారు పతకాలు సాధించారు. మంగళగిరి విజయ జూనియర్ కాలేజీ విద్యార్థి జి హేమ వర్ధన్ బంగారు పతకంతో పాటు స్ట్రాంగ్‌మెన్ టైటిల్, నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థి వై నిఖిల్, తెనాలి ఎన్నారై కాలేజీ విద్యార్థి శ్రీ లక్ష్మీ వినయ్‌శ్రీ బంగారు పతకాలు సాధించారని తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను ఆయా కళాశాలల యాజమాన్యాలు, పలువురు అభినందించారని అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

హోం ఓటింగ్‌పై అవగాహన కార్యక్రమాలు : కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలోని విభిన్న ప్రతిభావంతుల ఓటర్లు అందరూ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేలా ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లతోపాటు, హెూం ఓటింగ్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన జిల్లా ఎలక్షన్స్ మానిటరింగ్ కమిటీ (డీఎంసీఏఈ) సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో విభిన్న ప్రతిభావంతులందరూ (పీడబ్ల్యుడీ) ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్ల జాబితాలో పీడబ్ల్యుడీ ఓటర్లను మార్క్ చేయటం జరిగిందన్నారు. దీని ప్రకారం ప్రతి నియోజకవర్గంలో ఉన్న పీడబ్ల్యుడీ ఓటర్లకు పోలింగ్ బూత్‌లలో అవసరమై సౌకర్యాలు కల్పించటానికి రిటర్నింగ్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారన్నారు. జిల్లాలోని అన్ని పోలింగ్ బూత్‌లలో ర్యాంపు సౌకర్యం కల్పించటం జరిగిందన్నారు. ఎన్నికల సంఘం విభిన్న ప్రతిభావంతులకు ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించుకునే సౌకర్యం కల్పించటం జరగిందని, దీని కోసం బూత్ లెవల్ అధికారులు పీడబ్ల్యుడీ ఓటర్లు అందరికీ 12డీ ఫారంలు అందిస్తారని అవసరమైన వారికి ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించటం జరుగుతుందన్నారు. విభిన్న ప్రతిభావంతులందరూ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎన్నికల సంఘం సక్షమ్ యాప్‌పై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. స్వచ్ఛంద సేవాసంస్థలు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు అవగాహన కార్యక్రమాలలో భాగస్వాములు కావాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, డీఎంసీఏఈ సభ్యులు జిల్లా విభిన్న ప్రతిభావంతులు సంక్షేమ శాఖ ఏడీ సువార్త, జిల్లా అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారి పి.చెంచులక్ష్మి, విజువల్లీ చాలెంజ్డ్ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు కె.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ ఆధ్వర్యంలో 13న రాష్ట్ర విద్యా సదస్సు

పోస్టర్ ఆవిష్కరిస్తున్న కెఎస్ లక్ష్మణరావు, వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరులోని వెంకటేశ్వరా విజ్ఞాన మందిరంలో ఈనెల 13న యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యా సదస్సు నిర్వహి స్తున్నట్లు యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం స్థానిక బ్రాడీపేటలోని సంఘ కార్యాలయంలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ఎన్.వెంకటేశ్వర్లు, ఇతర నాయకులు సదస్సు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యుటిఎఫ్ స్థాపించి 50 వసంతాలు అయిన సందర్భంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో స్వర్ణోత్సవాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా 13 ఉమ్మడి జిల్లా కేంద్రాలలో సమ కాలీన అంశాలపై రాష్ట్ర సదస్సులు నిర్వహి స్తున్నట్లు చెప్పారు. ఆర్థిక, రాజకీయ కేంద్రీకరణలు- పర్యవసనాలు అనే అంశం పై గుంటూరులో జరిగే సదస్సులో ప్రధాన వక్తగా ప్రముఖ ఆర్థికవేత్త, స్వతంత్ర జర్నలిస్ట్ డి.పాపారావు పాల్గొని ప్రసంగిస్తాం న్నారు. ఆర్థిక సంస్కరణలు - వివిధ రంగాలపై ప్రభావం అనే అంశంపై ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణ రావు ప్రసంగిస్తారన్నారు. కావున ఉమ్మడి జిల్లాలో ఉన్న ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ యం. హనుమం తరావు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, యం. కళాధర్, నాయకులు జి. వెంకటేశ్వర్లు, సి.హెచ్ ఆదినారా యణ, జి.వెంకటేశ్వరరావు, ఎం.గోవిందు, జి.వి. ధనలక్ష్మి, ఎం.కోటిరెడ్డి, కే.ప్రేమ్ కుమార్, కే.ప్రభూజీ, షకీలా బేగం, బెల్లంకొండ ప్రసాద్, గోపయ్య, రాఘవులు తదితరులు పాల్గొన్నారు

వివిఐటిలో పారిజాత పర్వం చిత్ర బృందం సందడి

విద్యార్థులతో డాన్సులు చేస్తున్న చిత్రం యూనిట్

ప్రజాశక్తి - తెనాలి:వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల నంబూరులో మంగళవారం పారిజాత పర్వం చిత్రం యూనిట్ సందడి చేసింది. 30 వెడ్స్ 21 ఫేమ్ చైతన్యరావు, మాళవిక సతీశన్ హీరో హీరోయిన్లుగా తెరకెక్కిన పారిజాత పర్వం చిత్రం ఈనెల 19న విడుదల కానుంది. ఈ నేపధ్యంలో చిత్రం ప్రచారం నిమిత్తం యూనిట్ కళాశాలకు వచ్చింది .విద్యార్థులతో సెల్ఫీలు, డాన్సులతో సందడి చేశారు. సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రంలో సునీల్, శ్రద్ధాదాస్ ప్రధాన పాత్రల్లో నటించారని, యాక్షన్ డ్రామా, ఫన్ మిళితమైన చిత్రం ప్రేక్షకులను ఆకర్షిస్తుందని హీరో చైతన్య రావు చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వై మల్లికార్జున్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

8న వర్సిటీలో న్యాక్ కమిటీ పర్యటన

పనుల్లో వేగం పెంచండి : వీసి ప్రొఫెసర్ రాజశేఖర్

ప్రజాశక్తి - ఎఎన్‌యు :విశ్వవిద్యాలయంలో జరుగుతున్న న్యాక్ పనుల్లో వేగం పెంచాలని వైస్ ఛాన్సలర్ పి రాజశేఖర్ ఆదేశించారు. మంగళవారం విశ్వ విద్యాలయంలోని అధ్యాపకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీసి రాజశేఖర్ మాట్లాడుతూ న్యాక్ పనుల్లో నిర్లక్ష్యం చేయవద్దని, నేడో రేపో న్యాక్ పీర్ కమిటీ పర్యటన షెడ్యూల్ వస్తుందన్నారు. ఈనెల 8న న్యాక్ మాక్ కమిటి పర్యటన ఉందన్నారు. ఈ కమిటీలో ఏఎన్యూ మాజీ విసి ప్రొఫెసర్ కె వి. రావు, ఐఐఎస్సి బెంగళూరు నుంచి ప్రొఫెసర్ సుబ్బారావు, యోగి వేమన విశ్వవిద్యాల మాజీ విసి ప్రొఫెసర్ రామచంద్రారెడ్డి, జేఎన్టీయూ మాజీ విసి, ఏఎన్యూ ఇన్చార్జి వీసీగా పనిచేసిన ప్రొఫెసర్ విఎస్ఎస్ కుమార్ వర్సిటీని సందర్శిస్తారన్నారు. ఈ క్రమంలో వారిచ్చే సలహాలను, సూచనలను పాటించాలని పేర్కొన్నారు. దానిలో భాగంగా 7వ తేదీ ఆదివారం వర్సిటీ వర్కింగ్ డే గా నిర్ణయించామన్నారు. ఈనెల రోజులు కష్టపడితే విశ్వవిద్యాలయం ఉన్నత ర్యాంక్ సాధించేందుకు అవకాసం ఉంటుందని పేర్కొన్నారు. కళాశాలల ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు కళాశాల విభాగాలను సంసిద్ధం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల రోజులు ఎవరికి ఎటువంటి సెలవులు మంజూరు చేయవద్దని ఆదేశించారు. న్యాక్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి ఒక్క అధ్యాపకుడు తప్పనిసరిగా వారి వారి అకడమిక్ విషయాలను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. 300 మార్కులకు పీర్ కమిటీ విశ్వవిద్యాలయాన్ని అధ్యయనం చేయనుందని పేర్కొన్నారు. విభాగాధిపతులు, కోఆర్డినేటర్లు ఆయా విభాగాల్లో బాధ్యతగా పనులు చేయాలని సూచించారు. ఇప్పటివరకు ఏదైనా పెండింగ్ పనులు ఉంటే త్వరగతిన పూర్తి చేయాలన్నారు. పూర్వ విద్యార్థుల సంఘం కూడా చురుగ్గా పాల్గొనాలని సూచించారు. ఈ సమావేశంలో రెక్టార్ ఆచార్య పీ. వరప్రసాద మూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి కరుణ, ప్రిన్సిపల్స్ ఆచార్య స్వరూప రాణి, సిద్దయ్య, శ్రీనివాసరెడ్డి, గంగాధర్ రావు, ప్రమీలా రాణి, న్యాక్ కోఆర్డినేటర్ సంధ్య కోలే, అసిస్టెంట్ కోఆర్డినేటర్ గోపికష్ణ, అధ్యాపక సంఘం అధ్యక్షుడు బట్టు నాగరాజు, సిడిసి డీన్ ఆచార్య మధుబాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విసి, హాజరైన వర్సిటీ సిబ్బంది, విద్యార్థులు